

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు, బుధవారం | నవంబర్ 08, 2023 | www.navatelangana.com

లిఫ్ట్‌లో ఇరుక్కుని బాలుడి మృతి

- వాచ్‌మెన్ కుటుంబంలో విషాదం
- ఎల్బీనగర్‌లో ఘటన



వార్త మెయిన్ పేజీలో...

కారు వెనుక అదనపు క్యాబిన్‌లో గంజాయి

- రూ.25 లక్షల విలువ గల గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీసీపీ సాయిశ్రీ

12 లో..

మహానగరంలో
ఎన్నికల ప్రచార సిత్రాలు

- ఓట్ల కోసం నేతల పాట్లు
- రక్తికట్టిస్తున్న అభ్యర్థుల నటనలు..

తెలంగాణ అసెంబ్లీకి త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు.. నాయకులకు తెస్తున్న తంటాలు అన్ని ఇన్ని కావు. ఓట్ల కోసం నాయకులు పడరాని పాట్లు పడుతున్నారు. మహానగరంలో అన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచార సరళి కొంతపుంతలు తొక్కుతోంది. తమ ప్రచారాలు.. ఓటర్లను అంతగా ఆకర్షించడం లేదనేమోననో.. వినూత్న ప్రచారాలకు తెర తీశారు. కొత్త ఆలోచనలతో అభ్యర్థులు ఒకరిని మించి మరొకరు గారడీ చేస్తున్నారు. దాన్ని చూసి జనం నవ్వుకుంటున్నారు.

12 లో..











బీజేపీ బీసీ సీఎం ప్రకటన హాస్యాస్పదం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర ప్రభుత్వంలో తొమ్మిదేండ్లలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయని బీజేపీ.. నేడు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌కు మద్దతుగా బొరబండలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు సీట్లు గెలిచిన పార్టీ ముఖ్యమంత్రిని ఎలా చేస్తారని ప్రశ్నించారు. మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేసే బీజేపీ.. కల్లబొల్లి మాటల కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదని, తప్పకుండా మళ్లీ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి సాధించిందని, విశ్వనగరంగా రూపుదిద్దుకుందని తెలిపారు. ఐటీరంగం, పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటయ్యాయని, వేలాది లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పించినట్టు వివరించారు. అదేవిధంగా గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేసినట్టు చెప్పారు. దేశంలోనే ప్రముఖ నగరాల జాబితాలో హైదరాబాద్ ఒకటిగా నిలిచిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలు కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే అత్యధికంగా అమలు అవుతున్నాయని చెప్పారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోనూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించినట్టు చెప్పారు. నూతన కాలనీలు, బస్తీలు ఏర్పడటం, జనాభా పెరగడం వలన పెరిగిన అవసరాలను దృష్టిలో ఉంచుకొని రోడ్లు నిర్మాణం, డ్రయినేజీ వ్యవస్థ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం కల్పి స్తున్నట్టు చెప్పారు. తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీతో పాటు రూ. 1050 ఉన్న వంట గ్యాస్ సిలెండర్‌ను 400 రూపాయలకే ఇస్తామని సీఎం మ్యానిఫెస్టోలో ప్రకటించారని చెప్పారు. అదేవిధంగా రూ. 15 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించనున్నట్టు తెలిపారు. మహిళలకు సౌభాగ్యలక్ష్మి కార్యక్రమం కింద నెలకు రూ.3 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిం చనున్నట్టు చెప్పారు. లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి 70వేల వరకు ఇండ్లను అర్హులకు పంపిణీ చేశామని తెలిపారు. మరో లక్ష ఇండ్లను నిర్మిస్తామన్నారు. జూబ్లీహి ల్స్‌లోనూ అనేకమంది పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చినట్లు వివరిం చారు. జూబ్లిహిల్స్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతో తిరిగి ప్రజలు మాగంటి గోపీనాథ్‌ను గెలిపిస్తారని, ఆయన గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఖాదర్ బాబు, కృష్ణ మోహన్, రమేష్, ధర్మ, సురేందర్ యాదవ్, తదితరులు ఉన్నారు.

ముగిసిన కళా ఉత్సవ్ పోటీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హిమాయత్‌నగర్ జోన్‌లో కళా ఉత్సవ పోటీలు ముగిశాయని ఉప విద్యాశాఖ అధికారి ఎం.విజయలక్ష్మి తెలిపారు. సోమ, మంగళవారాలలో నృపతుంగ పాఠశాలలో జరిగిన ఈ పోటీలలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని, శాస్త్రీయ, జానపద సంగీతం, నృత్యం, ఏకపాత్రాభినయం, బొమ్మల తయారీ, ద్విమితీయ, త్రిమితీయ, చిత్రలేఖనం మొదలైన 14 అంశాలలో విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆమె చెప్పారు. మండల స్థాయి విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం డిప్యూటీ ఈవో మాట్లాడుతూ విద్యార్థులు , చదువుతోపాటు లలిత కళలలోనూ రాణించాలని అభిలాషించారు. కళలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని , ఒత్తిడిని తగ్గిస్తాయన్నారు. అంబర్‌పేట్, హిమాయత్ నగర్ మండల విద్యాధికారులు నిజాముద్దీన్ , లక్ష్మణ్ సింగ్, వివిధ ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు. వివిధ అంశాలలో న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన వారినీ సన్మానించారు.

'ప్రశ్న లేనిదే సమాజ అభివృద్ధి లేదు'



- పొఫెసర్ హరగోపాల్
- శాస్త్ర ప్రచారం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

2 లో..

2

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్

బుధవారం | నవంబర్ 08, 2023 | www.navatelangana.com



నగదు పట్టివేత..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మయూరి పాన్‌షాప్‌లో ఒక హోండా సిటీ కారు నంబర్ టీఎస్09ఎఫ్ఈ4547 వాహనాన్ని సుల్తాన్ బజార్ పోలీసులు తనిఖీ చేశారు. వాహనంలో రూ.7,50,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. నగదు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకుని తదుపరి చర్య కోసం రిటర్నింగ్ అధికారికి పంపమని ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు తెలిపారు.

ఎన్నికల మ్యానిఫెస్టోలో

అసంఘటిత కార్మికుల సమస్యలను చేర్చాలి

- డీబీఎఫ్, ఎన్ఎపడబ్ల్యూయు, టీటీవీయుల డిమాండ్..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రాష్ట్రంలో 93 శాతం ఉన్న అసంఘటిత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణలకు సమగ్ర చట్టం చేసే విధంగా రాజకీయ పారీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలలో హామీ ఇవ్వాలని కోఠి బీసీ సాధికారత భవన్‌లో మంగళవారం అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో అసంఘటిత కార్మికుల సమస్యలను చేర్చాలని వివిధ పార్టీలను డిమాండ్ చేస్తూ దళిత బహుజన ఫ్రంట్, వ్యవసాయ వృత్తిదారుల యూనియన్, తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం డీబీఎఫ్ రాష్ట కార్యదర్శి పులి కల్పన అధ్యక్షతన నిర్వహించి వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అసంఘటిత కార్మికుల ఎజెండాను విడుదల చేశారు. ఈ సమావేశంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, ఎన్ఏఎడబ్ల్యూయు జాతీయ నాయకులు మట్టగళ్ళ వెంకటయ్యలు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పొందడానికి ఎవరి దయదాక్షణాలతో పనిలేదన్నారు. పని చేసి సంపాదిస్తున్న వారంతా కార్మికులుగా సంక్షేమ పథకాలు పొందే హక్కు ఉందన్నారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులు 93% ఉన్నారని, దేశ ఆదాయంలో సగభాగానికి పైన వీరి నుండి వస్తున్నందున అసంఘటిత కార్మికులందరికీ సామాజిక భద్రత హక్కుగా అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలలో అసంఘటిత రంగ కార్మికులు కేవలం లబ్ధిదారులుగానే పరిగణించబడుతున్నారు. వారిని హక్కుదారులుగా గుర్తించాలన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలన్ని కలిపి నాలుగు లేబర్ కోడులను చేసినదని, వ్యవసాయ కూలీలను నైపుణ్యత గల కూలీలుగా చేర్చాలన్నారు. 2020 సామాజిక భద్రత కోడ్ చట్టంలోని నియమ నిబంధనలలో అసంఘటిత కార్మికులను, కార్మికులుగా గుర్తించి నమోదు చేయాలి, అన్ని రకాల పెన్షన్లు నెలకు అయిదు వేలు ఇవ్వాలన్నారు. పలు రకాల డిమాండ్‌లు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ సర్వీసు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.నాగన్న, టీటీవీయు రాష్ట్ర మహిళ కార్యదర్శి వెంకటేశ్వరమ్మ, వివిధ సంఘాల నాయకులు దుబాషి సంజీవ్, చుంచు రాజేందర్, దాసరి ఎగొండ స్వామి, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

'ప్రశ్న లేనిదే సమాజ అభివృద్ధి లేదు'

- ప్రొఫెసర్ హరగోపాల్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రశ్న లేనిదే సమాజ అభివృద్ధి లేదని, భారతదేశ ప్రగతికి తొలిమెట్టు ప్రశ్నేనని ప్రముఖ విద్యావేత్త రాజకీయ విశ్లేషకులు, ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సైంటిస్టులు సి.వి.రామన్, మేరీ క్యూరీ జన్మదినం పురస్కరించుకుని, శాస్త్ర ప్రచారం ప్రారంభించారు. ఎందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ప్రశ్న అతి ముఖ్యమైన పాత్ర పోషించిందని చెప్పారు. సమాజ అభివృద్ధికి దిక్సూచిగా ఉన్న ప్రశ్నపై దాడి పెరిగిందని అభిప్రాయపడ్డారు. నేటి పాలకులు ప్రశ్నించే గొంతులను టార్గెట్ చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో ఇకపై తమను ఎవరు ప్రశ్నించవద్దన్న లక్ష్యంతో దాడులకు దిగుతున్నారని చెప్పారు. ప్రశ్నించిన వారిపై నిర్బంధం పెరుగుతోందని, ఇది సమాజ శ్రేయస్సుకు ఏమాత్రం మంచిది కాదన్నారు. సంపద పెరగాలన్న, దేశం అభివృద్ధి చెందాలన్న, అది ప్రశ్న వల్లనే సాధ్యమవుతుందన్నారు. అన్యాయాన్ని, అసమానతలను ప్రశ్నించిన వారిపై దేశద్రోహం ముద్ర వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా ప్రశ్నించే గొంతులన్ని ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధిలో టెక్నాలజీ అత్యంత ప్రాధాన్యమన్నారు. ఒకవైపు దేశం శాస్త్ర, సాంకేతికంగా అగ్రదేశాల సరసన నిలుస్తుంటే పాలకులు మాత్రం సైన్స్‌పై దాడికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైన్స్ పై దాడిలో భాగంగానే పాఠ్యాంశాల్లో డార్విన్ సిద్ధాంతం, పీరియాడిక్ టేబుల్ తొలగించారని చెప్పారు. శాస్త్రవేత్తలకు ఇచ్చే అవార్డులను సైతం రద్దు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే సైన్స్ కార్యకర్తలంతా సైన్స్‌పై దాడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్వర్క్, భారత్ జ్ఞాన్ విజ్ఞాన్ సమితి సంయుక్తంగా శాస్త్రీయ దృక్పథంపై జాతీయ ప్రచారాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చాయి. ఈ పిలుపులో భాగంగా జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సైన్స్ పై దాడికి వ్యతిరేకంగా ప్రజలు, విద్యార్థుల్లో అవేర్నెస్ కార్యక్రమాలకు సమాయత్తమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శాస్త్ర ప్రచారంపై జనవిజ్ఞాన వేదిక రూపొందించిన ప్రణాళికను వివరించారు. సైన్స్ పై దాడికి వ్యతిరేకంగా నాలుగు నెలల పాటు రాష్ట్రంలో విద్యార్థులు, ప్రజలకు వివిధ రూపాల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. మూఢ నమ్మకాలు, చేతబడులు, బాబాల మోసాలను, మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా కళారూపాలతో ప్రజలను చైతన్య పరుస్తామని చెప్పారు. విద్యార్థుల్లో శాస్త్ర ప్రచారంపై అవగాహన కల్పించడానికి సైన్స్ కార్నివాల్, సెమినార్స్, స్టడీ సర్కిల్స్, చర్చా గోష్టులు, మీట్ ది సైంటిస్ట్, సైన్స్ జాతరను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా రాష్ట్ర ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాజా, వెంకట రమణ రెడ్డి, ట్రెజరర్ వరప్రసాద్, జెవివి హైదరాబాద్ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.లింగస్వామి, నాయకులు బురాన్, అల్తాఫ్, విద్యాసాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



ప్రజల ఆశీర్వాదంతో గెలుస్తా..

- ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్
- నేడు భారీ ర్యాలీతో నామినేషన్

నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో అత్యధిక మెజారిటీతో గెలుపొందుతానని కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. నేడు భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేస్తున్నానన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారం నేపథ్యంలో నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్‌లోని పవిత్ర నగర్, ఉదయనగర్, జెమినీ కాలనీ, దయారు మార్కెట్, తదితర బస్తీల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి అంజన్ కుమార్ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ప్రతి ఇంటిలో ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని వారి ఆశీర్వాదంతో ముషీరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్ యాదవ్, కల్పన యాదవ్, అంజి యాదవ్, తదితర నాయకుడు పాల్గొన్నారు.

బీసీని సీఎంగా బీజేపీ ప్రకటించడం హర్షణీయం

- బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్

నవతెలంగాణ-ఓయూ

ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు మంగళవారం మహంకాళీ జిల్లా బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని బీసీ నేతలు భారీగా తరలివెళ్లారు. సుక్క గణేష్ మాట్లాడుతూ బీసీ సీఎంగా బీజేపీ ప్రకటించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి కోట్ల రామకృష్ణ రాజీనామా

నవతెలంగాణ-అంబర్‌పేట:



కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకులు గ్రేటర్ హైదరాబాదు ఉపాధ్యక్షులు కోట్ల రామకృష్ణ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతర కృషి చేశానని కాంగ్రెస్‌లో సరైన గుర్తింపు లేదని బీసీలను అనుగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ రాజీనామా చేశారు. ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ లో సహకరించిన పార్టీ మిత్రు లకీ ప్రతి ఒక్కరికీ పేరుపేరు నా కృతజ్ఞతలు తెలియజేశారు.



అంబర్‌పేటలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

నవతెలంగాణ-అంబర్‌పేట:

అంబర్‌పేట్ నియోజకవర్గం అంబర్‌పేట్ డివిజన్‌లో జ్యోతిరావు పూలే విగ్రహం, ఓల్డ్ పటేల్ నగర్, హిమాయత్ నగర్, నరేంద్ర నగర్, పటేల్ నగర్ చౌరస్తాలలో అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా.సి రోహిన్ రెడ్డి పాదయాత్రలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అందరికీ వివరిస్తూ గడప గడప పాదయాత్రలో పాల్గొని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్లు అందజేత..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మహారాజ్ గంజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ చందర్, ఏఎన్ఎంలు అనిత, సంజీవ, స్టాఫ్ నర్స్ శ్రీతిక, అకౌంటెంట్ వినోద్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం | నవంబర్ 08 2023 | www.navatelangana.com

నేడు పద్మారావు నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్ ఎన్నికల నామినేషన్ దాఖలాలు చేస్తున్నారని బుధవారం పాదయాత్ర ఉండదని ఈ సందర్భంగా పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. గురువారం, నవంబర్9-ఉదయం10 గంటల నుంచి మెట్టుగూడ డివిజన్‌లో తన ఎన్నికల ప్రచార పాదయాత్రను వైట్ హౌస్ (చిలకలగూడ) నుంచి ప్రారంభిస్తారని, ఈ పాదయాత్ర కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలన్నారు.

ప్రజామద్దతు కూడగడతాం..!
అవినీతిమయమైన బీఆర్ఎస్‌ను ఓడిస్తాం



- ప్రభుత్వంపై విమర్శల విల్లు ఎక్కుపెట్టిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కోటనీలిమ

నవతెలంగాణ-బేగంపేట్

తెలంగాణ సెంటిమెంట్‌తో తలసానికి పదేండ్లు అధికారం ఇస్తే నియోజకవర్గంలో అవినీతి పరమైన పాలన చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట నీలిమ ఆవేదన వ్యక్తం చేశారు. అ అవినీతిని ఎండగట్టడానికి ప్రజా మద్దతు కూడగడతామని, అవినీతిమయమైన బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం అమీర్‌పేట్ డివిజన్‌లోని బల్కంపేట్, బీజేఆర్ కాలనీ, రేణుక నగర్ ప్రాంతాల్లో డాక్టర్ నీలిమ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.బాల్కంపేట ఎల్లమ్మ ఆలయం సందర్శించి కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వ హించి, అనంతరం ఇంటింటి ప్రచారం చేశారు. డాక్టర్ నీలిమకి స్థాక ప్రజల సమస్యలను వివరించారు. అనంతరం నీలి మ మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభు త్వమని, ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్హులు అందరికి అన్ని పథకాలు అందేలా చూస్తా మని హామీఇచ్చారు.నను గెలిపిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తానని అమెహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు భారీఎత్తున పాల్గొన్నారు.

ఇఫ్లూ వీసీని తొలగించాలని ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ డిమాండ్



నవతెలంగాణ-ఓయూ

ఇఫ్లూ వీసీ ప్రొ.సురేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలని కమిటీ అధ్యక్షులు కార్యదర్శి, ఆంజనేయులు,రవి నాయక్ అన్నారు. ఇఫ్లూ విద్యార్థులు యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పై వీసీ నియంతృత్వ విధానాల వల్ల యూనివర్సిటీలో శాంతియుతమైన ప్రదర్శన చేస్తుంటే, విద్యార్థుల పైన కక్షపూరితమైన దాడులు చేసే విధంగా కేసులు పెట్టే విధంగా వీసీ చర్యలు ఉన్నాయని తెలిపారు. గత కొద్ది రోజుల నుంచి యూనివర్సిటీలో ఉన్న క్యాంపస్ డెమోక్రసీని కాపాడాలని శాంతియుతమైన పద్ధతిలో నిరసన తెలియచేస్తున్న కూడా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విద్యార్థుల గొంతులు నొక్కుతున్న తీరు సరైనది కాదన్నారు. మంగళవారం వారు ఆర్ట్స్ కళాశాల ఎదుట ఇఫ్లూ ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. అక్కడ జరుగుతున్న సమస్యల పైన ఉస్మానియా యూనివర్సిటీ వేదికకు మాట్లాడానికి వస్తున్న విద్యార్థులను రాకుండా పోలీస్‌లు అరెస్టు చేసి అంబర్‌పెట్ పోలీస్ స్టేషన్ కు తరలించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విద్యార్థులపైన ఎలాంటి కేసులు లేకుండా వాళ్ళపైన పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ డిమాండ్ చేశారు. విసి నియంతృత్వా పాలనకు వ్యతిరే కంగా ఉద్యమిస్తాం అన్నారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే ఓయూ తరపు నుండి అన్ని విద్యార్థి సంఘాలను ప్రజా సంఘాలను కలుపుకొని ఇఫ్లు యూనివర్సిటీని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్లు ఎస్ఎఫ్ఐ నాయకులు దేవన్, అభయ్ అలీన ఉస్మానియా యూనివర్శిటీ ఎస్ ఎఫ్ ఐ నాయకులు, సాయి కిరణ్, రాజు సందీప్ పాల్గొన్నారు.

ఇఫ్లూలో రెండవ రోజు దీక్ష



ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) లైగింక వేదింపులకు గురైన విద్యార్థినికి న్యాయం చేయాలని సోమవారం నుంచి విద్యార్థులు చేస్తున్న దీక్ష రెండవ రోజు నిర్వహించారు. యూనివర్సిటీ గేట్ ఎదుట నిద్ర పోకుండా ధర్నా చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇఫ్లు విద్యార్దిని మాట్లాడుతూ. లైంగిక వేదింపులకు గురైన విద్యార్థి కి న్యాయం జరిగేంత వరకు మేము నిరసన దీక్ష కొనసాగిస్తామని అన్నారు. యూనివర్సిటీ లో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించాలి అదే విధంగా కొత్త కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. లేని యెడల దీక్షను విరమించేది లేదని హెచ్చరించారు.

అత్యధిక మెజార్టీతో గెలుస్తా..!

- 9 ఏండ్లలలో నియోజకవర్గంలో 90 శాతం ప్రజల సమస్యలను పరిష్కరించా..!
- నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా..!
- సనత్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్/ బేగంపేట

సనత్‌నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుస్తానని సనత్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని విజ యవంతం చేయాలన్నారు. నామినేషన్‌కు ర్యాలీగా వెళుతూ ప్రచారం కొనసాగిస్తామని, మీడియా సోదరులు పాల్గొని నామినేషన్ వేసే విధానాన్ని పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ వారికి భరోసా కల్పించిందన్నారు. అందువలన తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌కు తప్పకుండా విజయాన్ని అందిస్తారని, మూడవసారి కేసీఆర్‌ను గెలిపించి హ్యాట్రిక్ సీఎం అవుతారని, తాను కూడా గత ఎన్నికల కంటే ఎక్కువ మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూము ఇండ్లు నియోజకవర్గంలో ఇప్పటికే 80 శాతం పంపిణీ చేశామని, మిగిలిన వారికి కూడా తప్పకుండా ఇప్పిస్తానని, డబల్‌బెడ్ రూమ్‌ల నిర్మాణం నిరంతర ప్రక్రియగా ఐదు సంవత్సరాలు సాగుతుందని, ఎవరు అధైర్య పడ వద్దు అని అన్నారు. నియోజకవర్గంలోని నార్త్ ఇండియన్లు, సర్దార్జీలు, ముస్లింలు, క్రిస్టియన్లు, పూర్తిగా నాకు అండగా ఉన్నారని, అన్ని కులాల వారికి సంతృప్తికరంగా అభివృద్ధి చేశానని అందుకే ఈసారి ఓటర్లు బీఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.

బోరబండ డివిజన్‌లో మాగంటి గోపినాథ్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ బోరబండ డివిజన్‌లో రాజ్‌నగర్, వినాయక్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, డివిజన్‌లో అమలు పరచిన సంక్షేమ పథకాలను బోరబండ డివిజన్ ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. నిరంతరం ప్రజల్లో తిరుగుతున్నాను వారి సమస్యలుఅన్నీ తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించానని, అందుకే డివి జన్‌లో ప్రజలు హారతులు ఇచ్చి స్వాగతిస్తున్నార న్నారు. ప్రతి గల్లీ ప్రతి గడప గులాబీ మయం తో మరోకసారి ప్రజలు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం అందజేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. డివిజన్ అధ్యక్షులు కృష్ణ మోహన్,విజయ కుమార్, సమన్వయకర్త విజయ్‌సింహా, సిరాజ్, లక్ష్మణ్ గౌడ్ షరీఫ్,రామకృష్ణ,మున్నీర్, రమేష్ యాదవ్, వీరేశం వేముల, బండారి యాదయ్య, కోరె శివ కుమార్,యం ఆనంద్,పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎంఐఎం, కాంగ్రెస్ కార్యకర్తలు

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోకి ముగ్దులై 30 మంది సభ్యులు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుడు విజయసింహారెడ్డి అధ్వర్యంలో బోరబండ డివిజన్‌కు చెందిన ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీల నుంచి యువకులు ముదాసిర్, ఫైబాగ్, అబుసాహిత్, ఆరిఫ్,సోను, సమద్, రియాజ్, జోహర్, సమీర్, ఇమ్రాన్, హుస్సేన్, హఫీజ్, సోహైల్, యూనస్, రెహాన్,ఉస్మాన్,గౌస్,అమీర్, అఫ్రోజ్, మొహమ్మద్ రెహాన్, ఇమ్రాన్, ఒమన్ అండ్ మిత్ర బృందం తదితరులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరారు.వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా మారడానికి కార్యకర్తలు బాగా కష్టపడ్డారని ప్రశ ంసించారు. రహమత్ నగర్ డివిజన్‌లో యువ కుల కోసం అతిపెద్ద గ్రౌండ్ నిర్మించామని, ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపా రు. మూడవ సారి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో విజయం సాధిస్తుందని సీఎం కేసీఆర్ ముఖ్య మంత్రిగా ప్రమాణ శ్రీకారం చేస్తారని, సుమా రుగా 50 వేలమెజార్టీతోగెలుస్తానని దీమా వ్యక్తం చేశారు.



పేదల సంక్షేమం కోసం పని చేయాలి

నవతెలంగాణ-ఓయూ

పేదల సంక్షేమ ఏజండాతోనే రాజకీయ పార్టీలు ముందుకు రావాలని, అసెంబ్లీ ఎన్నికలలో పేద ప్రజల వద్దకు వస్తున్న ఆయా రాజకీయ పార్టీలు వారి సంక్షేమ ఎజెండా తోనే ముందుకు రావాలని దళిత సంఘర్షణ సమితి (డీఎస్-ఎస్) జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్ మండి అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశంలో అన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరుడు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్ల రాధాకృష్ణ హాజరై మాట్లాడుతూ గడిచిన10 సంవత్సరాలలో బీఆర్ ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళిత బంధు బీసీ బంధు నిరుపేదలకు ఎవరికి అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన వారిలో డీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, మిగితా నాయకులు ముఠా కొండ స్వామి, శశిరేఖ, జన్సీ, బందెలా రాజ్ కుమార్, కందుల శ్యామల, మోహన్, సోను, గంగాదేవి రమేష్ ముదిరాజ్, బీ.సురేందర్, చాకలి నాగేష్, పద్మ రావు ముదిరాజ్, వేణు, విష్ణు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజ్ కుమార్

నవతెలంగాణ-బంజారాహిల్స్



తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి రాజేంద్ర నగర్‌కు చెందిన ఆ పార్టీ నేత కోరని రాజ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం రేవంతరెడ్డిని రాజేంద్రనగర్ సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ కాంగ్రె స్ పార్టీని తిరిగి అధి కారంలోకి తీసుకువచ్చేం దుకు తమ నాయ కుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని రాజ్‌కుమార్ అన్నారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తమ అధ్యక్షుడు ఇచ్చిన ప్రతి పిలుపుకు సైనికుల పనిచేసి కాంగ్రెస్ విజయంలో భాగస్వామ్యులతామన్నారు.

అదం సంతోష్‌కు అపూర్వ స్పందన



నవతెలంగాణ-ఓయూ

రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్‌లోని దూద్ బావి, పిట్టల బస్తీ,చింత బావి ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ..సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు ఓటమి తప్పదన్నారు. నియోజకవర్గం లో బస్తీలను అభివృద్ధి చేయని పద్మారావు గౌడ్ ను ప్రజలు ఇంటికి పంపిస్తారు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో సికింద్రాబాద్ నియోజకవర్గం లో చేపట్టిన అభి వృద్ధిని పద్మారావు గౌడ్ తానే చేశానని చెప్పుకుని పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. పదేండ్ల లో బీఆర్ ఎస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సికింద్రాబాద్‌లో అమలు చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శృజన్, శిల్పాచారీ, కొండల్ వెంకటేశ్వర్ రావు, అనిల్, జయరాజు , గుంటీ కృష్ణ, షకీల్ ఖాన్, వహీద్, బెన్న, సతీష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలు చెప్పేవి అమలు కాని హామీలు

- అవి నమ్మి ఇబ్బంది పడొద్దు బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్, బీజేపీలు చెప్పే మాటలన్నీ అమలు కానీ హామీలు అని అవి నమ్మి ఇబ్బంది పడొద్దు బీఆర్ఎస్ అభ్య బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మార్నింగ్ వాక్‌విత్ బీఎల్ఆర్ ప్రచారంలో భాగంగా రామంతపూర్ పాలిటెక్నిక్ కళాశాల హబ్సిగూడ రవీంద్రనగర్ కాలనీ, కెప్టెన్ వీరరాజా రెడ్డి పార్క్‌లో, మార్నింగ్ వాకర్స్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, యోగ, మెడిటేషన్ చేస్తున్న వాళ్లం దరినీ బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆత్మీయంగా కలుస్తూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బండారి లక్ష్మారెడ్డికి వినూత్నంగా కర్ర సాము చేస్తూ ఘనంగా స్వాగతం తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో తెలం గాణలో జరిగిన అభివృ ద్ధిని, అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను వివరిస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే అది కేవలం బీఅర్ఎస్ పార్టీ కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల అమలుకాని హామీలు నమ్మి గోసపడొద్దంటూ, తెలంగాణ రాక ముందు తెలంగాణ వచ్చిన తర్వాత ఎంత అభివృద్ధి జరింగిందో ఒక్కసారి ఆలోచించి, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని బం డారి లక్ష్మారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ ప్రసిడెంట్ బి.వి.చారి, సోమిరెడ్డి, పి.రవీందర్ రెడ్డి, పి.నాగేష్, కాలేరు జై నవీన్, ప్రభాకర్, బాబు యాదవ్, బాలరాజు యాదవ్, ముస్తాక్, కైలాష్ పతి, చిన్న తదితరుపాల్గొన్నారు.

హస్తాన్ని నమ్మి ఆశీర్వదించండి: విజయరెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

జరగబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీని నమ్మి ఆశీర్వదించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీ హిల్స్ డివిజన్ జవహర్ నగర్, ఇందిరానగర్, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను తెలిపారు. ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆమె మాట్లాడుతూ బస్తీలు నిర్మించే నాయకులు కావాలా బస్తీలను కూలగొడతా అనే నాయకులు కావాలా మీరే ఆలోచించుకో వాలని, కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని, అక్కడి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని, ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలన్నారు. పేదలందరికీ కాంగ్రెస్ హయా లోనే న్యాయం జరుగుతుందన్నారు. బహుజనుల కోసం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను ప్రవేశపె ట్టిందని కరపత్రం ద్వారా ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో ముందుకు సాగారు. ఈ కార్యక్ర మంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులుమహిళలుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మద్దతు తెలపండి..సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేయండి

- డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు తార్నాకలో భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, ప్రజలు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్‌ను అభివృద్ధి పథంలో నడుపుతున్నామని, ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు సాధించి వివిధ కీలక ప్రాజెక్టులను కుడా చేపట్టామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పాదయాత్రలో భాగంగా మంగళవారం తార్నాక డివిజను పరిధిలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తో కలిసి వివిధ కాలనీలు, బస్తీల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచార పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణా ప్రభుత్వం ప్రజలకు ఉపకరించే సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆసరా పెన్షన్ల మొత్తాన్ని దశల వారీగా పెంచేలా, మేనిఫెస్టోలో చేసిన ప్రకటనతో ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. అదే విధంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పొందుపరచిన వివిధ అంశాలకు ప్రజల నుంచి సానుకూలత లభిస్తోంద ని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నా మని పద్మారావు గౌడ్ అన్నారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమలతో పాటు బీరాస సీనియర్ నాయ కులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. తార్నాక, చింతల్, కీమ్తీ కాలనీ, నాగార్జున నగర్, ఓల్డ్ డైరీ, హను మాన్ నగర్, తదితర ప్రాంతాల్లో పద్మారావు పాదయాత్ర సాగింది. డెయిరీఫామ్ కార్మిక సంఘం నేతలు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌తో సమావేశమై ఆయనకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో లడ్డు ముదిరాజ్, మధుకర్, వేణు గోపాల్ రెడ్డి,గీత దయాకర్, సునీల్, నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహనతో వ్యాధిని అరికట్టవచ్చు



- నందమూరి బాలకృష్ణ...

నవతెలంగాణ-బంజారాహిల్స్

క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తింస్తే దానిని పూర్తిగా నయం చేయగలుగుతామని, విషయంపై ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ ఆస్పత్రి చైర్మెన్ నందమూరి బాలకృష్ణ అన్నారు. మంగళవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రదర్శనన బంజారా హిల్స్2 అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మెరికాలో నివసిస్తున్న తెలుగు వారైన రవి పొట్లూరి ద్వారా అందజేశారని, ఆ 30 వీల్ చైర్లను స్వీకరించి, ఏటా 7 నవంబర్‌ను జాతీయ క్యాన్సర్ అవగాహన దినంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్‌పై ప్రజలలో అవగాహన కల్పించి, తద్వారా క్యాన్సర్‌ను త్వరితగతిన గుర్తించి ప్రాణాలు కాపాడడమనే ధ్యేయమన్నారు. ఈ దిశగా ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు పలు కార్యక్రమాలు చేపడుతాయని, ఈ కోవలోనే భారత దేశంలోనే ప్రముఖ క్యాన్సర్ చికిత్సా కేంద్రంగా పేరు గడించిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి, రీసెర్చి ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై ఎగ్జిబిషన్ (ప్రదర్శన) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన పలు అంశాలతో కూడిన పోస్టర్లు, ఇతర పరికరాలను ప్రజల సందర్శనార్థం ఉంచి వాటిపై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించ గలిగితే దానిని పూర్తిగా నయం చేయగలుగుతామని, విషయంపై ప్రజలలో అవగాహన కలిపించాల్సిన అవసరం ఉందన్నారు. మానవ శరీరంలో వచ్చే ఎలాంటి మార్పులు క్యాన్సర్‌ను సూచిస్తాయనే విషయాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు. 30వీల్‌చైర్ లను ఆస్పత్రి తరపున స్వీకరించారు. దాతలను అభి నందించారు. తర్వాత హాస్పిటల్ ఆవరణలో చికిత్స పొందుతున్న పేదరోగులు, వారి కుటుంబ సభ్యులకు దాతలు అందించిన 600 మిల్క్ బ్రెడ్‌లనుబాలకృష్ణ పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన పలువురు రోగుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని వారి సమస్య లను విని పరిష్కరించాలని ఆస్ప త్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్ర మంలో సీఈఓ డా. ఆర్ వి ప్రభాకర రావు, అసోసియేట్ డైరెక్టర్-యాడ్‌లైఫ అకడమిక్స్, డా కల్పనా రఘునాథ్, ఎం ఎస్,డా.ఫణి కోటేశ్వర రావు,లతో పాటూ పలువురు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థి, విద్యార్థిణులు, రోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తండ్రి సెంటిమెంట్‌తో ప్రచారంలో సాగుతున్న అభ్యర్థులు





నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు తండ్రి సెంటిమెంట్లతో ప్రజల ముందుకు వెళుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తండ్రి దివంగత ఎమ్మెల్యే సాయన్న 25 సంవత్సరాలు నియోజకవర్గానికి అనేక సేవలు చేశారని, నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ తనకు ఒక ఛాన్స్ ఇవ్వాలని ఆమె ప్రజలను కోరుతున్నారు. ఇద ఇలా ఉంటే ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెల తన తండ్రి మంచి కళాకారుడు అని, తాను గద్దర్ కుమార్తె అంటూ ఓట్లు అభ్యర్థిస్తున్నానని, తన తండ్రి ఆటపాట బాటతో తాను గెలిచే అవకా శాలు మెండుగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సాయాన్ని కుమార్తెల ఆశా నందిత ఇప్పటికీ రెండు పర్యాయాలు కార్పొరేటర్‌గా పోటీ చేసి ఒక పర్యాయం గెలిచారు. కానీ గద్దర్ కుమార్తె వెన్నెల రాజకీయాలకు కొత్త.. నియోజకవర్గానికి కొత్త పార్టీ నాయకులు కూడా కొత్త కావడం గమనార్హం. ఇద్దరు అభ్యర్థుల్లో గెలుపుతామదే అంటూ తమది అనే ధీమాతో ఉన్నారు. తండ్రి సెంటిమెంటును ఓటర్ల ముందుకు తీసుకుపోతూ ప్రచారంలో ముమ్మరంగా సాగుతున్నట్లు తెలియజేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

HMDA

బుధవారం | నవంబర్ 08 2023 | www.navatelangana.com

'సంక్షేమ పథకాలే ఈ రాష్ట్రానికి శ్రీరామరక్ష'

- కార్పొరేటర్ కొలుగుల జగన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఈ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి షిరిడి హిల్స్, శ్రీనివాస్ నగర్ ప్రాంతాలలో పార్టీ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి కెపి. వివేకానందను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వినూత్న రీతిలో అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ , బీజేపీలు ఎన్నికల సమయంలోనే హడావిడి చేస్తారు తప్ప తర్వాత కనపడరని వారి మాయమాటలు నమ్మొద్దన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో గడచిన పదేండ్లలో ఎంతో అభివృద్ధి జరిగిందని రానున్న రోజుల్లో హ్యాట్రిక్ గెలిపించుకోవాలని రాష్ట్ర మరింత పురోభివద్ధి చెందుతుందని అన్నారు.

అధికార పార్టీకి సూపర్ మాక్స్ కార్మికులు షాక్

- 36 మంది కార్మికులు నామినేషన్ పత్రాలు స్వీకరణ
- 200 మంది ముక్కుమ్మడిగా నామినేషన్లు వేస్తాం : కార్మికులు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సూపర్ మాక్స్ కంపెనీ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేశారని.. ప్రజా ప్రతినిధులపై నిరసనగా కార్మికులు నామినేషన్ వేయడానికి సిద్ధమయ్యారు. జీడిమెట్ల బస్ డిపో ఎదురుగా గల సూపర్ మాక్స్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న దాదాపు 1000 మంది కార్మికులు తమకు 18 నెలల నుంచి జీతభత్యాలు రావడం లేదని గత కొన్ని నెలలుగా కంపెనీ వద్ద నిరసన , దీక్ష కార్యక్రమాలు చేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా 18 నెలలుగా ప్రభుత్వంలో ఉన్న పెద్ద స్థాయి అధికారులను కలవడమే కాకుండా మంత్రి మల్లారెడ్డిని, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను, ఎమ్మెల్సీలను కలిసి వినతి పత్రాలు గతంలో అందజేసిన విషయం తెలిసిందే. పలుమార్లు ప్రజాప్రతినిధులు సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామంటూ హామీ ఇచ్చినప్పటికీ అది ఇప్పటివరకు నెరవేరలేదు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ కుత్బుల్లాపూర్ మీదుగా నర్సాపూర్ వెళ్లే క్రమంలో ఆయనను కేపీ వివేకానంద సమక్షంలో కలిసేందుకు ప్రయత్నించినప్పటికీ అది నెరవేరలేదు. నాటి నుంచి నేటి వరకు వారి సమస్య అలాగే ఉండిపోయింది.

నామినేషన్ల ద్వారా నిరసన గళం వ్యక్తం చేస్తాం

సూపర్ మాక్స్ కంపెనీ లో ఉన్న మూడు యూనియన్ లో ఉన్న దాదాపు 1000 మంది కార్మికులు ఎన్నికల వేళ ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఎన్ని సార్లు విజ్ఞప్తులు చేసినా తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల బరిలో నిలిచేందుకు కార్మికులు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మంగళవారం పెద్ద ఎత్తున కార్మికులు కుత్బుల్లాపూర్ రిటర్నింగ్ కార్యాలయానికి తరలివచ్చారు. ప్రస్తుతం 36 మంది నామినేషన్ పత్రాలు తీసుకున్నామని మరింతగా కార్మికులు ముక్కుమ్మడిగా 200 నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నామని కార్మిక నేతలు హెచ్చరించారు.తమ నిరసనగాళ్ళని వినిపించేందుకే నామినేషన్ దాఖలు చేయడానికి సిద్ధమయ్యామని, తమ సమస్యలను ఇకనైనా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎం.ఎస్. నాయుడు , సూర్యనారాయణ , రమేష్ కుమార్ , శ్రీధర్ గౌడ్ , రఘుపతి రెడ్డి , ఈశ్వర్ రెడ్డి , గోపాల్ రెడ్డి , వెంకటేశం , దయాకర్ , ప్రభాకర్ , జ్యోతి, రజిత , పూజ తదితరులు పేర్కొన్నారు.



క్రీడల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ - కూకట్ పల్లి

క్రీడలకు సంబంధించి అన్ని సౌకర్యాలను కూకట్‌పల్లి నియోజకవర్గంలో కల్పిస్తున్నామని ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు తెలిపారు. డబ్ల్యూపీసీ నేషనల్ 2023లో భాగంగా, బెంగుళూర్‌లో జరిగిన ఛాంపియన్షిప్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గం మోతినగర్‌కు చెందిన ఈగల తిరుపతి రావు పవర్ లిఫ్ట్ 220 కేజీల విభాగంలో, బెంచ్ ప్రెష్ 120 కేజీల విభాగంలో బంగారు పతకాలు సాధించాడు. అలాగే జాతీయ స్థాయి లో జరిగే పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు ఆయన క్యాంపు కార్యాలయంలో అతన్ని అభినందిస్తూ జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ సాధించాలని ఆకాంక్షించారు. ఆయన మాట్లాడుతూ, క్రీడల పట్ల విద్యార్థులను ప్రోత్సహిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా వారిని ముందుకు తీసుకెళ్లాలని దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో వారు అత్యుత్తమ ప్రతిభ సాధించే దిశగా, మనం ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు ప్రగతికి మలుపు

- తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్రాహ్మణ ఆత్మీయ



సమావేశంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ మర్రి గెలుపు ప్రగతికి మలుపన్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా అగ్రవర్ణ పేదలకు అభ్యున్నతి కోసం స్వయం ఉపాధి, విదేశీ విద్యా, దూప దీప నైవేద్య పథకం వంటి వినూత్నమైన పథకాలను రూపొందించిందని.. కావున మరల కారు గుర్తుకి ఓటు వేసి అఖండ మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఏర్పాటు చేసిన టీబీఎస్‌పీ మెంబర్ సుమలత శర్మ , సుధాకర్ శర్మ , జగదీష్ గౌడ్ , నాగేశ్వర సిద్ధాంతి శ్రీకాంత్, శికా ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో 'ఎన్ఎస్ఎస్' విద్యార్థుల పాత్ర కీలకం



నవతెలంగాణ- నేరేడ్‌మెట్

సమాజ సేవ చేయడంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల పాత్ర కీలక మని వందేమాతరం ఫౌండేషన్ కన్వీనర్ వై. మాధవ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో మంగళ వారం 'పిల్లల కోసం తొలిమెట్టు-కమ్యూనిటీ డెవలప్మెంట్' అనే కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శైలజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హజరైన ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సమాజ సేవ పట్ల ఆసక్తి చూపాలన్నారు. సామాజిక సేవ చేయటం అనేది ఆత్మ సంతప్తికి సంబం ధించిన విషయమని అన్నారు. పిల్లల కోసం అనే కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలలో ఎవరైతే చదువులో వెనుకబడిన విద్యార్థులు ఉన్నారో, వారిని గుర్తించి వారికి విద్యాబుద్ధులుః నేర్పిం చాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా విభాగం అధికారి డాక్టర్ ఎస్ రమేష్, డాక్టర్ జీఎన్ జగన్, జి.మల్లిక, డాక్టర్ కే.హాలియా, డాక్టర్ రచన, డాక్టర్ బ్రిజేష్, డాక్టర్ చంద్రయ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వినోద్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ డివిజన్ 4వ ఫేస్ లో డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్‌ను భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫణి, గిడుగు అప్పారావు, కేపీహెచ్‌బీ డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా నాయకులు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | నవంబర్ 08 2023 | www.navatelangana.com

'ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా...'



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఒక్క అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానాని బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం 139 ఈస్ట్ ఆనంద్ బాగ్ పరిధిలో మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింహరావ్ ఆధ్వర్యంలో తిరుమల నగర్, సత్తిరెడ్డీ కాలనీ, సత్య రాఘవేంద్ర కాలనీ, జవహర్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మరల మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో విజయం అందించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సర్కిల్ ఇన్‌చార్జీ జితేందర్ రెడ్డి, కార్పొరేటర్ మురుగేష్, డివిజన్ అధ్యక్షుడు నవీన్ యదవ్, నాగాకుమరి, విజయకుమారి, బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ఇంటింటికి తాగునీరు

• ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

దేశాన్ని పాలిస్తున్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు బేగంపేట ప్రజలకు ఏమి చేయలేదని, 9 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ బేగంపేట ప్రజలకు ఇంటింటికి తాగునీరు అందించిందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బేగంపేట డివిజన్‌లోని మయూర్ మార్గ్, ప్రకాష్ నగర్, మాతాజీ నగర్, శ్యామ్లాల్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరితో కలిసి ఆయన పర్యటించి బీఆర్ఎస్ పార్టీలో జరిగిన అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పలు కాలనీలను తిరుగుతుంటే మంగళ హారతులతో బతుకమ్మలతో నీరజనాలు పలికారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు వచ్చినప్పుడు ఇండ్లలోకి నీళ్లు వచ్చి ఇండ్లు మునిగిపోయే పరిస్థితిలో ఉన్న బేగంపేటలో రిటర్నింగ్ వాల్ ఏర్పాటు చేసి ఇండ్లలోకి నీళ్లు రాకుండా కాపాడమన్నారు. కాంగ్రెస్ బీజేపీలు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం అబ్బదాల ప్రచారం చేసి పబ్బం గడుపుకోనే పార్టీలన్నారు. అలాంటి పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేయాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో ప్రణాళికలు సిద్ధం చేసి దాదాపు 80 శాతం పరిష్కరించామన్నారు. ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కాని బేగంపేట స్మశాన వాటిక పనులు కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో పూర్తి చేసామని ఎంతోమంది ఉద్దండలు వచ్చినా కూడా ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు అత్యాధునిక సదుపాయాలతో స్మశాన వాటిక అందించామని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలైన కల్యాణ లక్ష్మి. షాది ముబారక్ వంటి పథకాలతో బేగంపేటలోని ఎంతోమంది పేద వారిని ఆదుకున్నామని రాబోయే రోజుల్లో పింఛన్లు రూ. 5000 అవుతాయన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని వచ్చాక ఎన్నికల హామీలను నెరవేర్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. ఆరోగ్య రక్ష వంటి పథకాలతో మరింత అభివద్ధి దిశగా రాష్ట్రాన్ని తీసుకువెళ్లేందుకు ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆరు గ్యారెంటీ పథకాలతో మేలు

• ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-మల్కాజిగిరి

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు కలుగుతుందని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్‌మెట్ బొడ్రాయి దగ్గర ఎన్నికల ప్రచారంలో భాగంగా కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, జీఎన్‌వీ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు జీడీ సంపత్ గౌడ్,పంజా శ్రీనివాస్ యాదవ్, కుట్టి శ్రీను, నరేందర్ గౌడ్, మహేందర్ గౌడ్, సాయినాథ్ గౌడ్ , కొండ గౌడ్ శాగంటి సాయి గౌడ్, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు

నవతెలంగాణ-మల్కాజిగిరి



బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్‌బీసీ సెల్ అధ్యక్షుడు శావంటి సాయి గౌడ్ మంగళ వారం నేరేడ్‌మెట్‌లోని గ్రామ బొడ్రాయి వద్ద జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. శావంటి సాయి మాట్లా డుతూ మల్కాజిగిరి అభివృద్ధి మైనంపల్లితోనే సాధ్యం అవుతుందన్నారు. కేసీఆర్ పాల నలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వేణు యాదవ్, యువ నాయకులు ఆకుల శ్రీనివాస్ యాదవ్,గోట్ల శ్రీకాంత్ యాదవ్, శోభన్,మహేష్ యాదవ్,ప్రేమ్ రాజ్, మహేష్ గౌడ్, రవి యాదవ్, సూరి బాబు, బాబు యాదవ్, శ్రీనివాస్ యాదవ్ నాయకులు



ఆ పార్టీలవి అమలుకు సాధ్యంకాని హామీలు

నవతెలంగాణ-మల్కాజిగిరి

కాంగ్రెస్, బీజేపీలు అధికారంలోకి రావడం కోసం అమలకు సాధ్యం కానీ హామీలను ప్రజల ముందుకు తీసుకువచ్చాయని, ఆ హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మధుసూదన్ నగర్, బ్యాంక్ కాలనీ, సాయిపురి, యాదవ్ నగర్‌లలో మంగళవారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరుగుతూ, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ద్వారానే అభివద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని, ంప్రతీ ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎమ్మెలే వెంటే మా పయనం : కాలనీ సంక్షేమ సంఘం

• ఎమ్మెల్యే వివేకానందకు పెరుగుతున్న మద్దతు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనాథ్ రావు, పరశురాంలతో పాటు దాదాపు




20 మంది ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివద్ధిలో నియోజకవర్గాన్ని అగ్రపథాన నిలిపే నాయకుడు వివేకానందకే తమ పూర్తి మద్దతు అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భగత్ సింగ్ నగర్ అభివృద్ధిలో తమ సహాయ సహకారాలు మున్ముందు కొనసాగుతాయన్నారు సీనియర్ నాయకులు బాలయ్య తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యేకు యూసీడబ్ల్యూఏ మైనారిటీ సభ్యుల మద్దతు



దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్, క్రిస్టియన్ మైనారిటీ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ మద్దతు ఎమ్మెల్యే కేపీ వివేకానందకే ఉంటుందని తెలియజేస్తూ ,భారీ మెజారిటీతో ఎమ్మెల్యే ని గెలిపించుకుంటామని తెలియజేశారు. యూసీడబ్ల్యూఏ సభ్యులు, క్రిస్టియన్ మైనారిటీ సభ్యులు,ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సైక్లింగ్ యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దుండిగల్

The general public are hereby informed that **Sri Banuka Raju, S/o Banuka Anjaneyulu,** aged about 37 Years 0cc:- Pvt. Employee, R/o H.No. 12-15-564, Manikshwari Nagar, O.U. Campus, Secunderabad, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Chikkadapally Branch, Hyderabad for depositing his title deeds Doct.No. 3556/2016 dated 27-08-2016 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to Sri Banuka Raju, S/o Banuka Anjaneyulu, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY All that the House bearing No. 12-15-470 on Plot No. 399 in Sy.No. 169, admeasuring 90.0 Sq.Yds or 75.24 Sq.Mtrs, constructed with R.C.C, situated at Manikeshwari Nagar, Secunderabad, Telangana State and Bounded as follows: North: Plot No. 400 Presently H.No. 12-15-470/A/1 South : Presently H.No. 12-15-469/A East : House on Plot No. 401 (Neighbour House) West : 30'0 Wide Road (Presently)

For NomosVistas, The Lawyers,
Govardhan Venu, Advocate & CEO
C-701, Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad
Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO. 3381 OF 2022

BETWEEN
M/s ICICI Bank Limited
Having its branch office at 5-9-2JVL Towers, Opp Assembly, Saifabad, Hyderabad.
Rep, by its POA Holder and Manager,Mr. Devarobina Akshay S/o. Srinivas Agod 23 years, Occ: Manager Ro, Hyderabad ...PLAINTIFF
AND
Jaggani Vidhya Sagar
To
Jaggani Vidhya Sagar
S/D/W/o Ashivadham Jagani
Aged about: 34 years, Occ: Private Employee R/o: Plot NO. 601, 602, Bakshiguda Nearu HB Colony, Near Pochamma Temple, Moula ali, Hyderabad 500040 ...DEFENDANT

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted to 17-11-2023 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //

Sd/-
G.KALYAN CHAKRAVARTHY
ADVOCATE
#H.No.6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel,Raj Bhavan Road, Somajiguda,Hyderabad - 82.

మహారాజ శ్రీ గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్ట్ భువనగిరి
O.S.NO.414 OF 2021

Between:
కొమ్మిడి అలివేల ....వాది
మరియు
వాకిటి నర్సిరెడ్డి మరియు ముగ్గురు ...ప్రతివాదులు

నోటీసు

1.వాకిటి సుహాస్‌రెడ్డి ,తండ్రి వాకిటి ప్రభాకర్ రెడ్డి ,వయస్సు:20 సంవత్సరాలు.
2.వాకిటి నిషారెడ్డి తండ్రి వాకిటి ప్రభాకర్‌రెడ్డి ,వయస్సు:18 సంవత్సరాలు.
ఇద్దరినివాసము 16-11-511/D/238, Flat No.106, Legend Homedale Apartments, అలీమ్ స్ట్రీట్, శాలివాహన నగర్ , అంబర్‌పేట్, మలక్‌పేట్,హైదరాబాద్.
....ప్రతివాది నెంబర్ 3 & 4

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా పైన తెలిపిన వాదిగారు ప్రతివాదులపై భాగ పంపిణీ గురించి పైన తెలిపిన కోర్ట్ లో దావా వేసినారు . అట్టి దావాలో ప్రతివాది నెంబర్ 3 & 4 గార్లకు ఎన్ని సార్లు నోటీసు జారి చేసిన మీకు తామీలు కాలేదు. అట్టి దావా తేది 14-12-2023 రోజున మీ యొక్క హాజరు గురించి వాయిదా కలదు. కావున మీరు స్వయంగా గాని మీయొక్క అడ్వకేట్ ద్వారా గాని పైన తెలిపిన కోర్టులో తేది 14-12-2023 రోజున ఉదయం 10.30 నిమిషము లకు హాజరు కాగలరు. లేని పక్షములో మీ పరోక్షమున కోర్ట్ వారు తీర్మాణం చేయుదురు.

(కోర్ట్ వారి అనుమతితో)

CH.నరేంద్ర ప్రసాద్,
పాశం శ్రీధర్
అడ్వకేట్స్,భువనగిరి.
సెల్:9247121003.

ప్రకటన
మహారాజ శ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో
E.P.NO.94/2021
IN
O.S.NO.263/2012

Kolli Gopala Krishna .....DHR
Vs
Kalicheti Narasa Reddy (Died) and others .....JDR's

To (JDr-3)
1. Kalicheti Murali Mohana Reddy S/o late Narasa Reddy, Plot No. 18. S.V.Road, Alexandar Road, Besides Hari Hara Kala Bhavan, Secunderabad.
2. Kalicheti Murali Mohana Reddy, S/o late Narasa Reddy, Plastic Surgeon, Yasodha Hospital, Alexandar Road,Secunderabad.

పై నంబరు ఇ.పి. లో **DHr** మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపియున్నప్పటికిన్ని మీరు తీసుకొనకుండా కాల యాపన చేయుచున్నందున, కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం **20.11.2023** తేదీకి వాయిదా వేసి యున్నారు గాన, మీరు **20.11.2023** తేదీన ఉదయం గం.**10.30** నిమిషము లకు పై కోర్టువారి యెదుట స్వయముగా కానీ లేక లాయరుగారి ద్వారాకానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు, లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని యిందు మూలము గా తెలియ జేయడమైనది.

కోర్టు వారి అనుమతి మేరకు వాయిదా తేదీ
20.11.2023

ఇట్లు
పవని శ్రీరామయ్య, బి.ఏ., బి.యల్.,

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: RAJENDRANAGAR
O.S.NO. 413 of 2023

Between:
1. Badam Umarani, W/o. late Badam Srinivas Rao,Aged about 62 years Occ: Household,
2. Mahesh Badam S/o late Srinivas Rao Badam,Aged about 40 years, Occ: Private Job,
Both are R/o Flat No. 401 and 501, 4 th Floor,Balaji Residency, Secretariat Colony, Near Manikonda Post,Gandipet Mandal, R.R.Dist
3. G.Vijaya Lakshmi, W/o G.Madhusudhan,D/o Late Badam Srinivas Rao Aged about 39 years, Occ: Housewife, R/o. H.No. 13-6-439/1/A/35,Balaji Nagar, Gudimalkapur, Asifnagar, Hyderabad ....PLAINTIFFS
AND
The Tahsildar, Gandipet Mandal R.R.District ... DEFENDANTS
All concerned

NOTICE

The plaintiffs herein have filed the above suit for declaration to declare them as legal heirs of Late Badam Srinivas Rao S/o Late Badam Suryanarayana Rao against all concerned (D2). The Hon'ble Court was pleased to order for substitute service for any objections from anybody and posted the matter to 30-11-2023. Hence, if any one got any objections are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorised counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law. Hence, this notice.

(BY ORDER OF THE COURT)
(T.L.SRIDHAR REDDY)
ADVOCATE
Upparpally, Rajendranagar
9885034438

IN THE COURT OF HONTILE PRL.SENIOR CIVIL JUDGE COURT: YADADRI-BHUVANAGIRI DISTRICT, AT : BHUVANAGIRI
I.A.NO. I OF 2020
IN
O.S.NO. 36 OF 2020

Between:
Surkanti Mounika ...Petitioner/ Plaintiff
AND
Kandadi Narsimha Reddy (a Narsi Reddy and others ...Respondents/Defendants

To,
1) **(R-6)** K.Dhananjaiah Sio K.Gopaiah, Aged about 65 years, Occ: Retired, Rio H.No.4-1-85/3, Bhavani Nagar, Nacharam, Hyderabad.
2) **(R-18)** Alva Buchamma D/o Late A.Ramulaiah W/o G.Prathap Reddy, Aged about 60 years, Occ: Agriculture, R/o Aushapur village, Ghatkesar Mandal, NI edchal-Malkajgiri District.
3) **R-19)** Alwa Jayamma D/o Late A.Ramulaiah, W/o Ram Reddy, Aged about 59 years, Occ: Agriculture, Rio Rampally Village, Keesara Mandal, Medchal-Malkajgiri District.
4) **(R-27)** P.Bilaskar Reddy S/u P.Chandra Reddy, Aged about 58 years, Occ: Business, Rio H.No.1-1©-27/34/A-1. Prakash Nagar, Begumpet, Hyderabad-16,

Whereas the above named plaintiff has filed Suit for partition and separate possession against you. The above suit is posted to 20-11-2023 for your appearance. You are hereby summoned to appear in person or through your pleader with your defence if any at 10.30 a.m. on the above said date before this Hon'ble Court, failing which the suit will be heard and determined ex-parte.

(By order of the Hon'ble Court)

Sd/
J.SRINIVAS REDDY,
M.RAMA DASU,
Advocates.
Address for service 0/o G 1, Raga Residency, Th cross, Road No.3, Rock Town Colony, Mansoorabad , Hyderabad-68
Counsel for Petitioner/plaintiff

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S. NO. 441 OF 2023

Between:
Sri. Meka Srinivas ...Plaintiff
AND
Sanjeeva Reddy and Others ...Defendants

To,
1. Chowdi Sanjeeva Reddy S/o. Venkat Reddy, Aged about 65 Years, 2. Chowdi Jeevan Reddy S/o. Yadi Reddy, Aged about Major, Both are Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandel, Medchal-Malkajgiri District-500043.
....Defendant Nos.1 & 2

The Plaintiff herein filed the above suit i.e., OS. No. 441 of 2023 against the Defendants before the Hon'ble Principal Junior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal and the above suit is posted on 21-11-2023 at 10-30 A.M. for the appearance of Defendant Nos.! & 2 before the Hon'ble Principal Junior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal. That incase of your absence on 21-11-2023 before the above said court, the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)

B. MADAN MOHAN
M. RAVI KUMAR
Advocates
Cell: 9160503500
9700389333
Medchal Malkajgiri

IN THE COURT OF THE HON'BLE, I ADDL, JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAI,
O. S. No, 591 OF 2023

1, Smt. P. Umarani &. 2 others ......Plaintiffs
AND
1. The Tahsildar, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District, Telangana State.
All concerned ... Defendants
To,
All Concerned ...Defendant No.2

PUBLIC NOTICE

Please take notice that the Plaintiffs 1. Smt. PASUPULA UMARANI, W/o. Late Pasupula Ramesh, 2. Smt. PARUSHA MAMATHA, W/o. Parusha Anjaneyulu, D/o. Late Pasupula Ramesh, 3. Smt. BANDAR' JYOTHI, W/o. Bandari Ramakrishana, D/o. Late Pasupula Ramesh, have filed the above suit against the Defendants vide O.S.591/2023 on the file of the above said Hon'ble Court to declare them as Legal Heirs of Late PASUPULA RAMESH, S/o. Late Pasupula Mallaiah in respect of the Property i.e., Plot bearing No.68, admeasuring 250.0 Sq. Yards or 209.0 Sq. Mtrs., in Survey Nos.272, 273, 273/Part, 273/Part, 279/Part, 279, 285, 286, 287, 288, 289, 290 & 292, situated at Dommarapochampally Village, Under Dundigal Municipality, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District, T.S. and the said suit stands posted to 20-11-2023, if any person having any objections in granting said relief may appear before the above court on 20-11-2023 at 10.30 A.M. either in person or through Advocate, failing which, the matter will be heard and decide as exparte.

// BY ORDER OF THE HON'BLE COURT //

G. MALYADRI YADAV,
Advocate
48-348/1, Ganesh Nagar, Chintal, I IYDERAI3AD-54. '
Cell No.7799473803

IN THE COURT OF II ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT: UPPAL AT: L.B.NAGAR
O.S.No. 1616 of 2022

Between:
P.Ashok Kumar ...Plaintiff
And
Smt.K.Neeraja ...Defendant
To,
Smt.K.Neeraja W/o K.Koteswar Rao, aged about 47 years, Occ: Employee,R/o.H.No.2-20-6/98/A, Chilka Nagar, Uppal Mandal, Ranga Reddy District. ...Defendant

NOTICE

The above named Plaintiff filed the above suit against you for Declaration of Title, Recovery of Possession and Mandatory Injunction in respect of Suit schedule property i.e., All that property admeasuring 126 square Yards with structures on the Southern side of plot No.6 in Sy.No.54 out of total extent of 400 Sq.Yds., with H.No.4-125/A/6 (New No.2-20-6/30/6) situated at Swaroop Nagar Colony Now Adarsh Nagar), Uppal Khalsa Village, under GHMC Uppal Circle, Uppal Mandal, Medchal Malkajgiri District. Said suit stands posted to 20-11-2023 at 10.30 A.M. for your appearance. If you fail to appear on the said date before the said Court, the matter will be disposed of in accordance with law.

// By Order of the Court//

D.Vijayender Rao
Advocate
G-2, H.No.2-2-18/31/B/1, D.D.Colony, Bagh Amberpet, Hyderabad-13

IN THE COUR OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. No. 5287 of 2023

Between:
Nanda bai namagowli & others ...plaintiffs
And
All concerned & others ...Defendants
To,
All concerned

Whereas the above named plaintiffs has instituted the above case to declare the plaintiffs herein as the legal heir of deceased Sri.Shivram Aundhekar, Smt .Mathura bai Aundhekar, Omkar Aundhekar & Sangeeta Aundhekar. Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on 20-11-2023 at 10:30 am to answer the claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence.

// By order of the court //

PRAMOD GONDHALE
ABHISHEK BALDWA,
KISHORE BALDWA,
Advocates
#5-3-106/1, Goshamahal, Hyderabad.
Ph: 8328178235

IN THE COURT OF THE HON'BLEPRL. JUNIOR CIVIL JUDGE: AT: MEDCHAL
O.S. No. 594 of 2023

Between :
Kurapati Bhargavi, W/o late Aitha Aravind @ Aravind Kumar,R/o Flat No.301, Plot No.13, Sri Vishnu Heights,KVR Rainbow colony, Bachupalli village and Mandal, Medchal Malkajgiri District .....Plaintiff
And
1.Bhupathi Sandya Rani, W/o Praveen,C/o M. Madhu Latha H.No.T-260/B, Nagarjuna colony, Gowthampur, Chunchupally Mandal, Bhadradri Kothagudem district.
2. Whom so ever concerned ..Defendants
To,
Whom so ever concerned

Take notice that the plaintiff filed the above suit for declaration to declare the plaintiff as legal heir of the deceased Aitha Aravind @ Aravind Kumar, who died on 17-07-2023. The above suit is posted to 16-11-2021. If any person having any objection in respect of the claim made by the plaintiff, they may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that the finished Flat No.301 in third floor with a built up area of 1080 sq.feet including common area and car parking No.8 area of 80 sq.feet along with undivided share of Land admeasuring 21.50 Sq.yards (out of total land measuring 335.55 Sq.yards) being constructed on Plot No.13, in Sy.no.7,8,11,13/A, 34 and 59 in the building complex known as :SRI VISHNU HEIGHTS: situated at Bachupalli village and Grama panchayath, Bachupally Mandal, Medchal Malkajgiri District, Telangana State and it is bounded by : East: Corridor, stair case and lift; West: Open to sky; North: Open to sky; South: Open to sky.

// BY ORDER OF THE COURT //

V.V.RADHA KRISHNA & ASSOCIATES
Advocates
506, B-Block, Mahalakshmi Estates,Opp: Maharashtra Bank, Nizampet Road,Kukatpally, Hyderabad – 500 085
Cell No.9848899808.
Counsel for the Plaintiff

మహానగరంలో ఎన్నికల ప్రచార 'సిత్రా'లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ అసెంబ్లీకి త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం అభ్యర్థులు పడుతున్న పాట్లు అన్ని ఇన్ని కావు. మహానగరంలో ఓటర్లను ఆకర్షించడానికి అభ్యర్థులు వినూత్న ప్రచారాలకు తెరలేశారు. ఇస్త్రీ చేసుడు, చాయ్ అమ్ముడు లాంటివి చేస్తూ ప్రజలను ఆకర్షిస్తున్నారు.

రెండున్నర నెలల కిందే బీఆర్ఎస్ పార్టీ ఒకటి రెండు మినహా సిట్టింగ్‌లకు సీట్లు ఖరారు చేస్తూ.. ఎన్నికలకు సమర శంఖం పూరించింది. ఇకేముంది ఆయా అభ్యర్థులు తమ తమ నియోజకవర్గంలో ప్రచారాలు షురూ చేశారు. అయితే ఇతర పార్టీల నేతలు కొంత ఆలస్యంగా ప్రచారంలోకి దిగారు. ఇక్కడిదాక బాగున్నది. ఇక అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలతో కొన్ని రోజులు ప్రచార రథాలతో తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకోగా.. తర్వాత రథం దిగి బస్తీబాట పట్టారు. అలాగే పాదయాత్రలతో బస్తీ నాయకులు, కులసంఘాలను, సామాన్య ప్రజ లను కలుసుకున్నారు. ఈ ప్రచార సమయంలో ఒకరేమో సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసి ఆశీర్వదించండి.. అంటే మరొకరేమో తమను గెలిపిస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని చెబుతున్నారు.. మరో పార్టీ అభ్యర్థులు ప్రకటించినా.. ఆ అభ్యర్థులు ఇంకా ఎన్నికల ప్రచారంలో అంతగా కనిపించడంలేదు.

గ్రేటర్ పరిధిలో ప్రధాన పార్టీల నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థులు దాదాపు గడిచిన 65రోజుల నుంచి విశ్రాంతి లేకుండా నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆచితూచి అడుగులు వేయడంతో అభ్యర్థుల జాబితా ప్రకటించడంలో కొంత ఆలస్యమైంది. కొద్ది రోజులు ప్రచారానికి దూరంగా ఉన్నా.. ఇప్పుడు వారు కూడా ప్రచారంలో స్పీడ్ పెంచారు. దీంతో గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో ప్రచార సందడి మొదలైంది. రోజుకో నాయకుడి ప్రచారంతో నియోజకవర్గాల్లో జాతర తలపిస్తుంది.

దీనికితోడు పార్టీలన్నీ దాదాపు ప్రచారంలో రావడంతో అభ్యర్థులు ఓటు.. ఓటరే లక్ష్యంగా వింతలు చేస్తున్నారు. ఇందులో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఇతర పార్టీలు ఆయా నియోజకవర్గాల్లో పట్టపగలే సిత్రాలను చూపిస్తున్నారు. ముఖ్యంగా ఇస్త్రీ చేసుడు, చాయ్ అమ్ముడు, కటింగ్, గడ్డలు తీసుడు, బస్సుల్లో ప్రచారం, దావత్‌లకు వెళ్లడం, కాళ్ల మొక్కడం, ఇండ్ల నిర్మాణాల వద్ద ఇటుకలు అందించడం, పిండివంటలు, బజ్జీలు దోశలు వేస్తున్నారు. అంతేగాక కొన్నిచోట్ల తన సమీప అభ్యర్థినే కలిసి ఓటు వేయాలని అడగడం వంటివి కనిపిస్తున్నాయి. దీంతో మహానగరంలో నాయకుల సిత్రాలను చూసి జనం ముక్కున వేలేసుకుంటున్నారు. అయితే ప్రస్తుతం సోషల్ మీడియా యుగంలో ఉన్న విషయాన్ని ఆయా పార్టీలతో పాటు అభ్యర్థులు గుర్తించుకోవాలి. ఎందుకంటే ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్ల కోసం ప్రజల వద్దకు రావడం.. ఎన్నికలు అయిపోయిన తర్వాత మీరెవరూ? మీరు నాకు ఓటేశారా? డబ్బులు ఇచ్చినామంటే నడవదు. ప్రస్తుత సాంకేతిక యుగంలో.. ఓట్ల కోసం అభ్యర్థులు చేసే పనులు, ఇచ్చే హామీలన్నీ ఎప్పటికీ సజీవంగా ఏదోక సమయంలో జనంలో తచ్చాడుతూ ఉంటాయనే విషయాన్ని ఆయా పార్టీల అభ్యర్థులు మరవొద్దని గుర్తెరగాలి.

ఇద్దరం కలసి పోయాం..పనిచేస్తాం

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని గెలిపించాలి : రామ్మోహన్ గౌడ్



నవతెలంగాణ- ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజక వర్గంలో ఇద్దరం కలసి పోయాం.. మేం ఇద్దరం కలసి పనిచేస్తాం, మా మధ్య ఎలాంటి మనస్పర్ధాలు లేవని ఎల్బీ నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత రామ్మోహన్ గౌడ్ అన్నారు. రామ్మోహన్ గౌడ్ తన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎల్బీనగర్ లో జరిగిన పరిణామాలు ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు. రెండు పర్యాయాలు ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి.. స్వల్ప తేడాతో రెండు పర్యాయాలు ఓడిపోయినట్లు గుర్తు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ కలిసి పోటీ చేయడం వలన బీఆర్ఎస్ ఓటమి పాలైందని అన్నారు. ఎన్నికల్లో లక్ష్మీప్రసన్న బీఎస్ రెడ్డి మాజీ కార్పొరేటర్ పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత టికెట్ ఇవ్వడాకుండా తనని కాంగ్రెస్ మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించడంతో తిరిగి పార్టీలో చేరినట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గం పునర్విభజనలో భాగంగా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ ఇస్తామని హామీ ఇవ్వడంతో బీఆర్ఎస్ లో చేరినట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో సుధీర్ రెడ్డి గెలుపు కోసం తన బాధ్యతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ సీఎంగా, మూడోసారి ఎల్బీనగర్ లో సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ లో అభివృద్ధి తమ ఇద్దరి మధ్యనే జరిగిందని గుర్తు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మా ఇద్దరితోనే సాధ్యమని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పైన ఎలాంటి అవగాహన లేని వాళ్ళు పోటీ చేస్తున్నారని, వారి వలన ఏమి జరగదని దెప్పిపొడిచారు. అంతేకాదు అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ లీడర్లు వచ్చి ఎల్బీనగర్ లో పోటీ చేస్తే ఏం అభివృద్ధి జరుగుతుందని ఎద్దేవా చేశారు. కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మరని ఆయన పేర్కొన్నారు. తాను కూడా ఒక బీసీ బిడ్డని అని, ఆర్. కృష్ణయ్య వచ్చినప్పుడు తనను కాదని ప్రజలు ఆయనకు ఓట్లు వేసి గెలిపించారని ఆయన గుర్తు చేశారు. అప్పుడు బీసీ బిడ్డగా నాకు అన్యాయం జరిగిందని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం సుధీర్ రెడ్డితో కలిసిపోయినట్లు తెలిపారు. ఎల్బీనగర్ ప్రజలు తన కలయికను కోరుకుంటున్నారని అందుకే ఇద్దరం మనస్పర్ధాలు తొలగించుకొని ప్రజల కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రామ్మోహన్ గౌడ్ అభిమానులు ఈ ఎన్నికల్లో సుధీర్ రెడ్డి గెలుపు కోసం పనిచేయాలని కోరారు.

కారు వెనుక అదనపు క్యాబిన్‌లో గంజాయి



- రూ.25లక్షల విలువ గల గంజాయి స్వాధీనం
- డీసీపీ సాయిశ్రీ

నవతెలంగాణ - హయత్ నగర్

ఓ కారు బంపర్ వెనుక భాగంలో గంజాయి పట్టేంత భాగాన్ని ఏర్పాటు చేసి గంజాయిని తరలిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి..నిందితుడి వద్ద నుండి 25లక్షల రూపాయల విలువ గల గంజాయిని పట్టుకున్నారు. మంగళవారం డీసీపీ సాయిశ్రీ ఎల్బీనగర్‌లో ఉన్న తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రానికి చెందిన రాజు. అదే ప్రాంతానికి చెందిన అతుల్ సాత్య గైక్వెడ్. (డ్రైవర్‌గా)ఉంటూ విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో నుండి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రానికి తరలించేందుకు గాను విశాఖపట్నంకు చెందిన సన్యాసిరావు నుండి రాజు కొనుగోలు చేసి మహారాష్ట్రానికి తరలిస్తున్న క్రమంలో పెద్ద అంబర్ పేట ఔటర్ రింగ్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ఓ వాహనంలో 87.600కేజీల గంజాయి పట్టుబడింది. అదే విధంగా అతని వద్ద నుండి ఒక కారు, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ 25లక్షల రూపాయలు ఉంటుందన్నారు. ప్రధాన నిందితుడైన రాజు, గంజాయి సప్లై చేసే సన్యాసి రావులు పరారీలో ఉన్నారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ జోన్ అడిషనల్ డీసీపీ కోటేశ్వర రావు, వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి, హయత్ నగర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్, ఎస్ఐ చందర్ సింగ్‌లు ఉన్నారు.

గోషామహల్ బీఆర్ఎస్ టికెట్‌పై వీడిన ఉత్కంఠ

- నంద కిషోర్ వ్యాస్ బిలాల్‌కు బీ-ఫామ్ అందజేసిన కేటీఆర్
- గోషామహల్‌లో సందడి




నవతెలంగాణ - ధూల్ పేట్

గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ టికెట్‌ను అధిష్టానం నంద కిషోర్ వ్యాస్ బిలాల్‌కు ప్రకటించడంతో ఉత్కంఠ వీడింది. టికెట్ కోసం పోటీపడిన వారందరీ ఎదుటే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిలాల్‌కు బీ-ఫామ్ అందజేశారు. దీంతో గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు గోషామహల్ బిలాల్ కార్యాలయం వద్ద సందడి చేశారు. ఆయా డివిజన్లలో నాయకులు, శ్రేణులు టపాసులు పేల్చారు. సోమవారం బిలాల్ పుట్టిన రోజు, మరునాడే అధిష్టానం అభ్యర్థిగా ప్రకటించడంతో పార్టీ నియోజక వర్గం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. నియోజక వర్గం టికెట్ కోసం ఆశించిన నాయకులను నిరాశ పడకుండా పార్టీ గెలుపు కోసం అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. అనంతరం బిలాల్ మాట్లాడుతూ గోషామహల్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రావణ్ కుమార్, ఆశిష్ కుమార్ యాదవ్, పూజా వ్యాస్ పాల్గొన్నారు.

పుస్తకాలు మేధాశక్తిని పెంపొందిస్తాయి

- ప్రభుత్వ సిటీ కళాశాల పుస్తక ప్రదర్శనలో డాక్టర్ విప్లవ దత్ శుక్లా



నవతెలంగాణ - ధూల్ పేట్

పుస్తకాలు మేధాశక్తిని పెంపొందిస్తాయని ప్రభుత్వ సిటీ కళాశాల ఉప ప్రాచార్యులు డాక్టర్ విప్లవ దత్ శుక్లా అన్నారు. మంగళవారం కళాశాల గ్రంథాలయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పుస్తక సంపదను విద్యార్థులు చదవడం అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. గ్రంథాలయంలో నూతన పుస్తకాలు, ప్రాముఖ్యత కలిగిన, ఎలక్ట్రానిక్, ఉచిత అంతర్జాల సౌకర్యం, పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న పుస్తక సంపదను ఉపయోగించుకొని.. జ్ఞానాన్ని అర్జించి, ఉన్నత విద్యావంతులుగా మేధావులుగా ఎదగాలని సూచించారు. సీనియర్ అధ్యాపకులు డాక్టర్ రత్న ప్రభాకర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో ఉన్న వనరులను ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని కోరారు. సంధానకర్తగా గ్రంథ పాలకులు డాక్టర్ రవి కుమార్ చేగోని వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సీనియర్ ఏలూరి యాదయ్య, డాక్టర్ నీరజ, డాక్టర్ కే భాస్కర్, డాక్టర్ శంకర్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ కోయి కోటేశ్వరరావు, డాక్టర్. శ్రీదేవి, డాక్టర్. అనిల్ బుసి, డాక్టర్. పద్మానురాధ తదితర అధ్యాపకులు, గ్రంథాలయ శాస్త్ర విభాగ విద్యార్థులు పాల్గొన్నారు.

సబితమ్మను గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆర్కే పురంలో మంగళవారం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను, మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
బుధవారం | నవంబర్ 08, 2023 | www.navatelangana.com

రేణుకా ఎల్లమ్మ కల్యాణంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. మంత్రి మల్లారెడ్డి తన అనుచరులతో కలిసి రేణుక ఎల్లమ్మ కల్యాణంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా దొంగల మైసమ్మ వద్ద మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.

బోధకాల యువతికి చికిత్స విజయవంతం





నవతెలంగాణ-సిటీబ్యూరో

సోమాలియాకు చెందిన 18 ఏళ్ల యువతికి ఏడేండ్ల నుంచి ఎడమ కాలు వాపు ఉంది. తొలుత సాధారణ వాపుగానే ఆమె భావించినప్పటికీ, ఈ వాపు ఎక్కువ కావటం, క్రమంగా పరిమాణం పెరగటం మొదలైనది. ఎడమ కాలు బాగా లావు కావటంతో పాటుగా ఆమె నడవటానికి కూడా ఇబ్బందిగా పరిణమించింది. మూడేండ్లుగా ఆమె పూర్తిగా మంచానికి పరిమితమైనది. తన కాలు చికిత్స కోసం ఆమె అనేక దేశాల్లో, పలు ఆసుపత్రులకు వెళ్లారు. అయినప్పటికీ ఎటువంటి నివారణ, చికిత్స, ఆమె పొందలేకపోయారు. చివరకు మెడికవర్ ఆసుపత్రులలోని వాస్కులర్ విభాగానికి ఆమె వచ్చారు. ఆమె ఆరోగ్య స్థితిని పూర్తిగా పరిశీలించిన తర్వాత, రోగికి లింఫెడెమా నాస్ట్రస్ వెరుకోసా (బోధకాలు) ఉన్నట్లు నిర్ధారణ అయింది. డాక్టర్ సయ్యద్ మహ్మద్ అలీ అహ్మద్‌తో కూడిన వాస్కులర్ సర్జికల్ బందంజ్ డాక్టర్ మధు వినయ్ నేతత్వం లోని ప్లాస్టిక్ సర్జరీ బృందం, డాక్టర్ వేణుగోపాల్ నేతత్వంలోని అనస్థీషియా బృందం ఆమెకు దశలవారీ శస్త్రచికిత్సను చేయాలని నిర్ణయించారు. డీబల్కింగ్, చివరకు స్కిన్ గ్రాఫ్టింగ్‌తో రోగి లింఫోవెనస్ అనస్టామోసిస్ (శస్త్ర చికిత్స) చేయించుకున్నారు. ఆమె ఒక్క కాలు నుంచి 50 కిలోల కంటే ఎక్కువ కణజాలాలను వైద్యులు తొలగించారు. ప్రపంచవ్యాప్తంగా చాలా తక్కువ సంఖ్యలో ఈ తరహా కేసులు నమోదయ్యాయి. లింఫెడెమా నోస్ట్రస్ వెరుకోసా (బోధకాలు)కు చికిత్స ఉంది. అయితే రోగికి దీని పట్ల తగిన అవగాహన చాలా ముఖ్యం. మరీ ముఖ్యంగా సమస్య పెద్దది కాకుండానే మూల కారణం అన్వేషించి తగిన చికిత్స పొందటం వల్ల త్వరగా కోలుకునే అవకాశాలు ఉంటాయని డాక్టర్ సయ్యద్ మహ్మద్ అలీ అహ్మద్, డాక్టర్ మధు వినయ్ తెలిపారు.

అక్టోబర్ మహా విప్లవం వార్షికోత్సవ సభ



నవతెలంగాణ-కాప్రా

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో అక్టోబర్ మహా విప్లవ వార్షికోత్సవం సభ జిల్లా పార్టీ ఆఫీసు కమలానగర్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సభకు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ. నరసింహారావు, పార్టీ హైదరాబాద్ జిల్లా మాజీ కార్యదర్శి పి ఎస్ ఎన్ మూర్తి పాల్గొని మాట్లాడారు. అక్టోబర్ మహా విప్లవం ప్రపంచ దేశాలను ఎంతో ప్రభావితం చేసిందని చెప్పారు. మొదటి ప్రపంచ యుద్ధం కాలంలోనే ప్రపంచ శాంతిని కోరటం యుద్ధంలో పాల్గొన్నాని పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్‌ను తుదముట్టించిన ఘన చరిత్ర కలిగినది సోవియట్ యూనియన్ అని చెప్పారు. సంక్షేమ రాజ్యాలుగా రూపొందినందుకు గొప్ప ప్రయత్నం జరిగిందని చెప్పారు. నేడు సోవియట్ యూనియన్ పతనమైనప్పటికీ, అది అందించిన సంక్షేమ ఫలాలు ప్రపంచంలో ప్రతి మనిషి చవిచూస్తున్నారని చెప్పారు. పి ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో శాంతి కాముక దేశంగా పరిణతి చెంది సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా వెనకబడిన దేశాలు తమ స్వయం ప్రతిపత్తితో అభివృద్ధి చెందటానికి దోహదపడిందని అన్నారు. భారతదేశం కూడా దానికి ప్రభావితమై స్వాతంత్ర పోరాటంలో ప్రధాన పాత్రను పోషించింది అని చెప్పారు. అక్టోబర్ మహా విప్లవం మానవాళికి ఎంతో దిక్సూచి చూపించి అనేక సోషలిస్టు దేశాలను రూపొందించడానికి దోహదపడిందన్నారు. యాదగిరిరావు మాట్లాడుతూ అక్టోబర్ మహా విప్లవం స్ఫూర్తిని తీసుకొని భారతదేశంలో నేడు ఉన్న మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా సమిష్టిగా ముందుకు సాగి ఒక నూతన వ్యవస్థను రూపొందేందుకు కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జే చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు, జయప్రకాష్, జాన్, ఉనికిష్టన్, సిహెచ్ ప్రసాద్, ప్రసాద్ బాబు, శారద, శివరామకృష్ణ, సాంబశివరావు, శోభ, నర్సింగరావు, వెంకటేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు రోగ నిర్ధారణ చికిత్సలో ఆధునిక పద్ధతులపై శిక్షణ



నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీ నక్క ప్రభాకర్ గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ కొంపల్లి, అమెరికాలోని విస్కాన్ సిన్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో పశురోగ నిర్ధారణ, చికిత్సలో ఆధునిక పద్ధతులపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిక్షణలో భారతదేశంలోని 8 రాష్ట్రాల 1962 సంచార పశు వైద్యాశాలల యొక్క పశు వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలలో పశు పరీక్ష విధానం, పశు రోగ నిర్ధారక విధానం, పశు చికిత్స పద్ధతులపై అవగాహన కల్పించారు. డైరీ ఫారం యాజమాన్యులు శ్రీ నక్క ప్రభాకర్ గౌడ్ , నక్క ప్రవీణ్ గౌడ్ శిక్షణ ఏర్పాట్లు చేసి సహకరించారు.ఈ కార్యక్రమంలో విస్కాన్ సిన్ యూనివర్సిటీ తరుపున గౌ" కీత్ పాల్సన్ , గౌ" ర్యాన్ బ్లేవర్ , గౌ" రేన్ రనీ , గౌ" గై డేవిడ్ జడర్నకి , వి ఎం ఎల్‌సి కొంపల్లి ప్రతినిధి డా" సౌజన్య, డా" యోగేష్ పటేల్, డా" కగీష్ మిషరా, డా" చంద్ర శేఖర్, డా" దివ్యశ్రీ , సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 30న మన చేతి వేలికి ఇంకు



- ఆ తర్వాత తెలంగాణ అంతటా పింకు..పింకు
- ఎన్నికల ప్రచారంలో మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-కీసర

నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో మన చేతి వేలికి ఇంకు..ఆ తర్వాత తెలంగాణ అంతా పింకు ...పింకు మాయంగా మారుతుందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం నాగారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వద సభ కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నమ్మకం అంటే కేసీఆర్.. విశ్వసం అంటే బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను ప్రజలు మరోసారి దీవించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రంలో దివాళా తీశాయన్నారు. ప్రజలకు మోసపూరిత మాటలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టాలన్నారు. మేడ్చల్ నియోజక వర్గంలో ప్రభుత్వం నుండి ఎన్నో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. నాగారం మున్సిపాలిటీని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భద్రారెడ్డి, నాగారం మున్సిపల్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి ఎం.శ్రీనివాస్, కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ యువ నాయకులు కౌకుట్ల రాహుల్‌రెడ్డి, వమాన్‌రావు, నరేందర్‌రెడ్డి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను విస్మరించిన కేసీఆర్



నవ తెలంగాణ-అంబర్‌పేట

ఉద్యమకారులకు ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ పూర్తిగా విస్మరిం చారని తెలంగాణ ఉద్యమకారుడు చిట్టేడి నర్సింహారెడ్డి ఆరోపించారు. ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తిస్తామని అన్ని విదాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినప్పటికి ఏ ఒక్కటీ ఆచరణకు నోచుకోలేదని ఆయన ఆరోపించారు. మంగళవారం బర్కత్ పురలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారుల నమ్మకాన్ని కేసీఆర్ వమ్ముచేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోనే తెలంగాణ ఉద్యమకారులంతా సీఎం కేసీఆర్ చేసిన మోసానికి తీవ్ర నిరాశలో ఉన్నారని ఆయన చెప్పారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని సీఎం కేసీఆర్ విమర్శలు చేశాడని ఆయన ఆరోపించారు. సోనియా గాంధీ రుణం తీర్చుకోవడానికే తమతోపాటు ఉద్యమకారులంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, అంబర్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి. రోహిణిరెడ్డి సమక్షంలో రెండు రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఉద్యమకారులు పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి. రోహిణి రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తాడు ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కె.పి మురళీ కృష ,కె.నర్సింగ్ రావు, మహ్మద్ కాజా తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో రెండు నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నుంచి మంగళవారం రెండు నామినేషన్లు దాఖలు చేశారు. రవీందర్, గాజులరామారం, మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్), ముత్యపాగ శివ కుమార్, శ్రీచైతన్య సంక్షేమ సంఘం, గాజులరామారం గ్రామం, స్వతంత్ర అభర్థిగా నామినేషన్ వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు తెలిపారు.



14

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

బుధవారం | నవంబర్ 08 2023 | www.navatelangana.com

అభివృద్ధికి ఆటంకం కలిగించే వారికి అవకాశం ఇవ్వొద్దు





- మాజీ ఎమ్మెల్యే దానం

నవతెలంగాణ-బంజారాహిల్స్

అభివృద్ధికి ఆటంకం కలిగించే వారికి అవకాశం ఇస్తే అంత అగమైపోతారని ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం నియోజికవర్గం పరిధిలోని బంజారాహిల్స్ డివిజన్ ప్రేమ్‌నగర్‌లో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే తమకు అవకాశాన్ని ఇవ్వాలని, రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మి మోసోవద్దని హితవ పలికారు. రాష్ట్ర ప్రజలతో పాటు ఖైరతా బాద్ నియోజకవర్గ ప్రజల కుటుంబ సభ్యుల్లో తాను ఒకరినపి, తను చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి జీహెచ్ఎంసీలో ప్రధాన ప్రతిపక్షమైన బీజేపీ కార్పొరేటర్లు తనతో పాటు అభివృద్ధిలో భాగస్వామ్య అయ్యారని గుర్తు చేశారు. ప్రజా సేవకు అంకితమై తాను జీవిస్తాననీ తనకు ప్రజా జీవితంలో ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలియజేశారు. భారతీయ రాష్ట్ర సమితి నాయ కులకు కార్యకర్తలకు నేడు ఉదయం 09 గంటలకు బీఆర్ఎస్, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ కార్యక్రమం లక్డీకపూల్ ద్వారక హెూటల్ నుండి ఖైరతాబాద్ రైల్వే ట్రాక్ వరకు ర్యాలీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు మహిళా సోదరిమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్రం నుంచి ఆమెను బహిష్కరిస్తున్నం



- వైఎస్ఆర్‌టీపీ నాయకులు

నవతెలంగాణ-బంజారా హిల్స్



వైఎస్ఆర్ షర్మిల అనాలోచిత, మోస పూరిత నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సభ్యత్వానికి, పదవులకు మూకుమ్మడిగా రాజీనామాలు చేసిన వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు,కార్యకర్తలు. రాజకీయ భవిష్యత్తును ఆశిస్తూ, వైయస్సార్ సంక్షేమ రాజ్యాన్ని స్థాపించాలని సదుద్దేశంతో పార్టీలో చేరమని గట్టు రామచందర్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గౌతమ్ ప్రసాద్‌తో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఆశయాలను కలలను షర్మిల తన నియంతృత్వ ఏకపక్ష ధోరణితో కల్లలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత గల అధినేత్రి షర్మిల దానికి పూర్తి భిన్నంగా వ్యవహరించి కార్యకర్తలను మోసం చేశారని తీవ్రంగా వ్యతిరేకిస్తూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీని బ్లాక్ మేయిల్ చేసి బేరమాడుతూ వైఎస్సార్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో కలిపేయాలని ఆలోచనే తప్ప కార్యకర్తల మనోభావాల గురుంచి కాని, పార్టీ అభివృద్ధి గురించి కానీ ఆలోచించలేదన్నారు. పార్టీకి సొంత ఏజెండా రాజకీయ కార్యాచరణ లేకుంటే మనుగడ సాగదన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పార్టీని వీడి వెళుతున్నామన్నారు. త్వరలో తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యవతి శాంత రాజ్, డానియల్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, నియంతృత్వ బీఆర్ఎస్, బీజేపీలను ఓడించండి

- అమరవీరుల స్ఫూర్తితో నియంతృత్వ, ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం..
- ఐఎఫ్‌టీయు జాతీయ నాయకులు బి. ప్రదీప్

నవతెలంగాణ-ముషీరాబాద్



అవినీతి,నియంతృత్వ బీఆర్ఎస్, ఫాసిస్టు బీజేపీ పార్టీలను ఓడించండని అమరవీరుల స్ఫూర్తితో నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని ఐఎఫ్‌టీయు జాతీయ నాయకులు బి. ప్రదీప్ పిలుపు నిచ్చారు. విద్యానగర్ మార్క్స్ భవన్‌లో భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన భారత విప్లవోద్యమంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు భారత కార్మిక సంఘాల సమైక్య(ఐఎఫ్‌టీయు) జాతీయ నాయకులు బి.ప్రదీప్ హాజరై అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 1 నుండి 9 వరకు దేశ వ్యాప్తంగా అమర వీరుల సంస్మరణ సభలు జరుగుతున్నాయన్నారు. భారత విప్లవోద్య మంలో చంద్ర పుల్లారెడ్డి, చారు మజుందర్, దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, పోట్ల రామనరసయ్య, నీలం రామ చంద్రయ్య, జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చంద్ర కృష్ణ మూర్తి, రాయల సుభాష్ చంద్రబోస్, అరుణోదయ రామారావు, పూనెం లింగన్న, బాటన్న, కోటన్న, చింతా లక్ష్మి, ముస్మి, కాచినపల్లి అమరవీరులు పీడిత ప్రజల విముక్తి కోసం, దోపిడీ సమాజాన్ని కూల్చాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిపోయి నియంతృ త్వంగా పరిపాలించిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చింద`న్నారు. గత పదేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పరిపాలనను కొనసాగించాయన్నారు. కనీస ప్రజాస్వామిక హక్కులను కూడా కాల రాసిందన్నారు. నిరుద్యోగంతో యువత పిట్టల్లా రాలుతున్నారని, కాలేశ్వరం అవినీతితో కూలిపోయే స్థితికి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ అవినీతి నియంతృత్వం పెరిగిపోయిందని ప్రజలు ఆ పార్టీని విశ్వసించే స్థితి లేదన్నారు. బిజెపి ప్రభుత్వ మతోన్మాద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మహేష్, ఏఐకేఎంఎస్ నాయకులు మహేందర్, పీఓడబ్ల్యూ నాయకులు అనసూయ, గీత, పీడీఎస్‌యు నాయకులు శ్రీను, ఆసిఫ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ సభకు భారీగా హాజరైన బీజేపీ నేతలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

చలో ఎల్బీ స్టేడియం బీసీల ఆత్మగౌరవ సభకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ పరిధిలో వెంకటగిరి నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ బీజేపీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, నాగార్జున, హకీమ్, చంద్రమోహన్, కామేష్, రాజేందర్ గుప్తా, శ్రీనివాస్, లక్ష్మణ్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

15

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

బుధవారం | నవంబర్ 08 2023 | www.navatelangana.com

భారీ మెజార్టీతో గెలిపించండి

- ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఎన్నికల్లో తనను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని 9 వ ఫేస్‌లో ఆయనతో పాటు స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వెళ్ళి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

- ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద
- నాయి బ్రాహ్మణుల సంక్షేమ భవనానికి గాజులరామారంలో స్థలం కేటాయింపు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ ప్రాంత నాయి బ్రాహ్మణులు అభ్యున్నతికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కెపి. వివేకానంద్ అన్నారు. మంగళ వారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నాయి బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారి ఆత్మ గౌరవాన్ని పెంపొందించిన బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కు కృతజ్ఞతగా మద్దతు తెలుపుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆత్మీయ సమ్మేళనం"లో నియోజక వర్గ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సంక్షేమ భవనానికి నియోజకవర్గంలో స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు. నాయి బ్రాహ్మణుల అభివృద్ధికై 250 యూనిట్ల ఉచిత విద్యుత్, పన్ను మినహాయింపు చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ యేనన్నారు. అంతేకాక బీసీ బందు ద్వారా నియోజకవర్గంలోని 150 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ప్రోత్సహించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వమేదేనన్నారు. నాయి బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసే బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని కట్టబెట్టాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టీ. లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు రేనయ్య నాయి, చైర్మన్ ఎస్. రవి బాబు నాయి, ప్రధాన కార్యదర్శి పరమేష్ నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు సురేష్ నాయి, మాజీ అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు, కోశాధికారి మహేందర్ నాయి, రవీందర్ నాయి, మైలారం యాదగిరి, వాసు, బిఎస్ఆర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన సంతోష్ రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాగిల్లాపూర్ మోడీ బిల్డర్స్ గ్రీన్ హౌస్ కాలనీ ప్రెసిడెంట్ వి. సంతోషి రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు, ఇతర హామీలకు ఆకర్షితులై కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ కొలన్ హన్మంత్ రెడ్డికి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని వాగ్దానం చేశారు.

అభివృద్ధి, సంక్షేమాలతో తెలంగాణ ముందుకు..



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళుతుందని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు ను అఖండ మెజారిటీతో గెలిపించాలని మంగళవారం కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని సాయి నగర్, సర్దార్ పటేల్ నగర్, భగత్ సింగ్ నగర్ ఫేస్ - 1 కాలనీలలో ఆయన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కష్ణారావు కషితో కెపిహెచ్‌బీ డివిజన్ ను ఎంతో ఆదర్శ డివిజన్ గా మార్చుకున్నామన్నారు. ఎన్నో ఏండ్లుగా ఉన్న ట్రాఫిక్ ఇబ్బందులను కడతేర్చేందుకు ఎక్కడికక్కడ ఫ్లైఓవర్లు నిర్మించుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మరింత అభివద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటెయ్యాలన్నారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు కష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, నారాయణ రాజు, మాజీ కౌన్సిలర్ ధనలక్ష్మి, రాజేష్, సాయి శ్రీనివాస్, పాతూరు గోపి, కట్టా నర్సింగరావు, రేష్మ, నాయకులు, మహిళా నాయకులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్‌తోనే ప్రయాణం

- కొలను శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుండిగల్

బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత రెడ్డి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తాను రాజకీయంగా ఇంత వాడిగా ఎదిగానంటే మీడియా మిత్రులతో పాటు అన్ని వర్గాల ప్రజలు, తన శ్రేయోభిలాషులు, అభిమానులే కారణమని తెలిపారు. 2001లో యువజన కాంగ్రెస్ నాయకునిగా తన ప్రస్థానం ప్రారంభమవ్వగా ఆ వెంటనే జరిగిన నిజాంపేట్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిజాంపేట్ ఉప సర్పంచ్ పదవిని తన సోదరుడు భద్రారెడ్డికి దక్కేదానిలో క్రియాశీలకంగా పనిచేసినట్టు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తనకు రాజకీయ జీవితం ఇవ్వగా మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమానిగా ఆయన కాంగ్రెస్ లో ఉన్నన్నాలు ఆయన వెంటే తన ప్రస్థానం కొనసాగిందన్నారు. అనంతరం అప్పటి రాజకీయ పరిస్థితులకనుగుణంగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో చేరినట్టు చెప్పారు. కాలక్రమేణా 2014లో తెలంగాణ రాష్ట్రం సిద్దించడం ఆ సమయంలో ఇప్పటి సీఎం కేసీఆర్ త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రం తేవడం అప్పటి టీఆర్ఎస్ అధికారం వస్తుందని అన్ని సర్వేలు చెప్పినప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్సార్సీపీలోనే కొనసాగానని.. అయితే మంత్రి హరీశ్‌రావు టీఆర్ఎస్‌లో చేరాలన్నారన్నారు. పార్టీ నుంచి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే టికెట్ కూడా ఇస్తానని చెప్పినా ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్సార్సిపిలోనే కొనసాగానని.. 2014లో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి 27000 వేల పైచిలుకు ఓట్లను సాధించానన్నారు.. అనంతరం జీహెచ్ఎంసీ ఎన్నికలకు ముందు 2015లో మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో దాదాపు 2 వేల మందితో బీఆర్ఎస్ పార్టీలో చేరానని..పార్టీలో చేరినప్పటి నుంచి ఆ పార్టీ పటిష్ఠతకు ఎంతో కషి చేశానన్నారు. అయితే 2019 నిజాంపేట్ కార్పొరేషన్ ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డిన తననుకాదని అప్పటికప్పుడు వచ్చిన ఓ కుటుంబానికి మేయర్ పదవి ఇచ్చి తనను అవమానించారన్నారు. స్థానికంగా ఉండే ఓ ప్రజా పతినిది ద్వారా వేధింపులు తీవ్రతరం చేసి, ఆర్థికంగా, మానసికంగా ఒత్తిళ్లు మరింత పెంచారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉండలేని పరిస్థితులను వారే స్వయంగా సష్టించారని చెప్పారు. వ్యక్తి ఆరాధనకే ప్రాధాన్యత ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీని వీడాలని కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ తో తిరిగి ప్రయాణించాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటించారు.



కాంగ్రెస్‌ను గెలిపిస్తే యాదవుల అభ్యున్నతికి కృషి

- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తనను గెలిపిస్తే యాదవుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం వినాయక నగర్ డివిజన్ పరిధిలోని మూడు గుండ్ల దగ్గర యాదవ సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే ముఖ్య అతి థిగా హజరైనారు. ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలి పించాలనికోరారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరించారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నా రు. గత ఐదేండ్లలో చేసిన అభివద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు, కొనసాగించిన సేవా కార్యక్రమాలు చూసి మీరందరూ 'చేతి' గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో యాదవ సంఘం సభ్యులు బాలేష్ యాదవ్, సుందర్ యాదవ్, కుట్టి శ్రీను, సత్యనారాయ ణ యాదవ్, అశోక్ యాదవ్, మోహన్ యాదవ్, ఆకుల శ్రీనివాస్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీనివా స్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



'సీఎం కేసీఆర్ పాలనకు తిరుగులేదు'

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనకు తిరుగులేదని మూడోసారి హ్యాట్రిక్ సాధించి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. మంగళవారం గాజులరామారం డివిజన్ పరిధి ప్రకాశం పంతులు నగర్, భవాని నగర్, చిత్తరమ్మదేవి నగర్ ,పి.ఎం రెడ్డి నగర్ పలు ప్రాంతాలలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం ముమ్మరం చేస్తూ కేపి. వివేకానంద్ ను గెలిపించాలని మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారని తెలిపారు. తమ పాలనకు ప్రజల నుండి అడుగడుగున ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు . "అన్ని వర్గాల ప్రజలకు అండ బీఆర్ఎస్ జెండా" అంటూ నినాదాలు చేశారు. డివిజన్ అధ్యక్షులు, సీనియర్ బీఆం ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేన నాయకులతో కూన శ్రీశైలం గౌడ్ భేటీ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జనసేన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకుడు నందగిరి సతీష్, జనసేన కార్యకర్తలను జగద్గిరిగుట్ట డివిజన్‌లోని అంజయ్య నగర్ లో గల ఆయన నివాసంలో బీజేపీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు బీజేపీ - జనసేన పొత్తులో భాగంగా, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కుత్బుల్లాపూర్‌లో బీజేపీ గెలుపునకు సమిష్టిగా పనిచేయాలని కోరారు. అన్ని విధాలుగా తాను సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. బీఆర్ఎస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేయాలని అందుకు నడుం బిగించి పనిచేయాలని తెలిపారు. జనసేన ప్రతినిధి నందగిరి సతీష్ మాట్లాడుతూ జనసేన నాయకులు కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలియజేయడంతో పాటు మీ గెలుపునకు కృషి చేస్తామని కూన కు హామీ ఇచ్చారు.



ఎల్బీస్టేడియంలో జరిగిన బీజేపీ బహిరంగసభలో పాల్గొన్న జన సైనికులు, బీజేపీ కార్యకర్తలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | నవంబర్ 08 2023 | www.navatelangana.com

అధికార పార్టీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి



నవతెలంగాణ-దుండిగల్

స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రజలు తమ జీవితాలు మారతాయని నమ్మి మోసపోయారని, పదేండ్లు ప్రజలు అధికారం కట్టబెట్టితే బీఆర్ఎస్ పార్టీతో అష్ట కష్టాలు పడుతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి అధికార దాహం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోని ప్రజాప్రతినిధులను రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, కుతుబుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుతుబుల్లాపూర్ నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో ప్రజలు మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజా ప్రతినిధిలే ప్రజల సమస్యలు గాలికి వదలడంతో అనేక చోట్ల తాగునీటి సమస్య, డ్రయినేజీ వ్యవస్థ ,రోడ్లు అస్తవ్యస్తమయం కావడంతో బాచుపల్లి నిజాంపేట్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారాయని అలాగే తాగునీటి ఎద్దడి బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీ, నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప, గాగిలాపూర్ , జగద్గిరిగుట్ట వంటి అనేక ప్రాంతాలలో ట్యాంకర్లతో నీటిని అందజేయడంతో ప్రజలు అట్టి నీటిని డ్రమ్ములలో నిలువ చేసుకోవడం వల్ల బ్యాక్టీరియా వంటి క్రిములు చేరి అనారోగ్యాల బారిన పడుతున్నా అధికారపార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు నీటి సమస్య లేదని తెలుపడం శోచనీయం అని తెలిపారు. నిజాంపేట్ బాచుపల్లి, ప్రగతి నగర్‌లలో ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అభివృద్ధి సాధించామని గొప్పలు చెప్పుకుంటూ అబద్దాలతో ఎక్కడ చూసినా కబ్జాలు అవినీతిమయం గా మారిందని తెలిపారు. సామాన్యుడు చిన్న ఇండ్లు 59 జీవో ద్వారా నిర్మించుకుంటుంటే వారి ఇండ్ల పై లక్షలలో నోటీసులు పంపిస్తూ కట్టకుంటే కూల్చివేతలు, అధికార పార్టీ వారు మాత్రం ఎకరాల్లో ప్రభుత్వ భూమి కబ్జాలమయం అవుతున్న వారిపై ఎటువంటి చర్యలు ఉండవని తెలిపారు. విద్యుత్ కార్యాలయాల్లో ప్రజలు వెళ్లి తమ బస్తీలలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని అడిగిన ప్రజల వద్ద అనేక చోట్ల అధికారులు సిబ్బంది డబ్బు మామూళ్లతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రజలు బీఆర్ఎస్ ఆగడాలని అరికట్టి, బుద్ధి చెప్తారని కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రానున్న కాంగ్రెస్ పాలనలో పేదవారి కోసం గృహాలు నిర్మించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని, అలాగే భూకబ్జాలు ఆపార్టీ నాయకుల కబంధహస్తాల్లో ఉన్నటువంటి భూములను రక్షించి న్యాయపరంగా చెందవలసిన వారికి తిరిగి అందజేయ చేయనున్నటు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీనియర్ నాయకులు బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పేదలందరికీ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాది

- బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధి, రాజీవ్ గహకల్పలో మనపాటి శ్రీనివాస్ సుమారు 400 మంది అర్జీకే వాసులతో కలిసి, అక్కడే నిర్వహించిన సభలో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్, బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డిల ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. కుత్బుల్లాపూర్ లో కూన శ్రీశైలం గౌడ్ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని.. ఆయన గెలుపులో భాగస్వామ్యం అయ్యేందుకే, బీజేపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి కే పి వివేకానంద పేదలకు ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇండ్ల పట్టాలు ఇప్పించడంలో విఫలమయాడని అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్ల పట్టాలు ఇప్పించానని, మళ్లీ గెలిపిస్తే పేదలకు అండగా ఉంటానని అన్నారు. మనపాటి శ్రీనివాస్ తో కలిసి యోగి, సంజయ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, కిషన్ రెడ్డి, బన్నీ తో పాటు సుమారు 400 మంది బీజేపీలో చేరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంది శ్రీరాములు, నాయకులు లక్ష్మీపతి రాజు, భీమరాజు, విజేందర్ రెడ్డి, కుమ్మరి శంకర్, విగ్నేష్, రాము, విజయ్, అఖిల్, క్రాంతి, గంధం కుమారస్వామి, సంజు కుమార్, టైగర్ రాము, గోపి, చక్రి, సంతోష్, పవన్, దేవి, శిరీష, అరుణ తదితరులు పాల్గొన్నారు.



ప్రతాప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 100 మంది, 125 గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్‌లో బీఆర్ఎస్‌కు చెందిన సుమారు 150 మంది రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు,పెద్దలు కె.యం.ప్రతాప్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి, కొలన్ హన్మంత్‌రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌లో చేరిన వారు సికిందర్, రాము, రాజశేఖర్, శివకుమార్, సాయి, రోహిత్ అనిల్, మిల్ బిన్, నాయుడు, రోహన్,కొలుపుల శ్రీనివాస్ ముదిరాజ్, నారబోయిన సత్యనారాయణ ముదిరాజ్, సోనబోయిన సత్యనారాయణ ముదిరాజ్, వేముల రాజ్ శేట్టి, సంతోష్ కుమార్, సయ్యద్ తహర్, సుల్తాన్, హైమద్, సయ్యద్ అమీర్, ఎండీ జరీన్, షేక్ జమీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీలోకి చేరికలు..



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్, అపురూప కాలనీ కి చెందిన యువ నాయకుడు దిలీప్ సుమారు 200 మందితో కలిసి అపురూప కాలనీలో ఏర్పాటు చేసిన సభలో బీజేపీ కుత్బుల్లాపూర్ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ , రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి ల సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి, సంక్షేమం బీజేపీతోనే సాధ్యమని భావించి, బీజేపీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అభివద్ధి, సంక్షేమంలో ప్రగతి పథంలో నడుస్తుందని, దేశ ప్రగతిలో భాగస్వామ్యం అయ్యేందుకే, యువత బీజేపీలో చేరుతున్నారనికూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అవినీతి పాలనను అంతం చేయడానికి, బీజేపీకి మద్దతు ఇచ్చి, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఉస్మానియా ఆస్పత్రి యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవం



- అధ్యక్ష, కార్యదర్శులుగా మొహమ్మద్ అబ్దుల్ రహీం, లక్ష్మీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆదేశాల మేరకు ఉస్మానియా ఆస్పత్రి యూనిట్ ఎన్నికల అధికారి కె.ఆర్.రాజ్ కుమార్, సహా ఎన్నికల అధికారి కుర్రాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఉస్మానియా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. ఆస్పత్రి యూనిట్ అధ్యక్షుడిగా మొహమ్మద్ అబ్దుల్ రహీం, కార్యదర్శిగా లక్ష్మీ, అసోసియేట్ అధ్యక్షుడిగా పి.రాజు, ఉపాధ్యక్షుడు-1గా డి.వి.కులకర్ణి, ఉపాధ్యక్షుడు-2గా మొహమ్మద్ ఫయాజ్ ఖాన్, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.అనూప్ కుమార్, మొహమ్మద్ మన్సూర్ అహ్మద్, ఓ.ఎల్. మన్నెమ్మ, కోశాధికారిగా బి.శోభ, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎస్.మధుసూదన్, కార్యనిర్వాహక సభ్యులుగా ఖాజా నసీరుద్దీన్, సయ్యద్ ఆసిఫ్, సి.ఎన్. కళ్యాణ్, ఎం.అఖిల, ఎన్.సురేఖ ఎన్నికయ్యారు. వీరందరికీ ఎన్నిక ప్రొసిడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు.. జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముజీబ్, కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్‌ని, ప్రభాకర్‌ను సన్మానించి.. జిల్లా సభ్యు లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన యూనిట్ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందిస్తూ, రానున్న రోజుల్లో బంగారు తెలంగాణ ఏర్పాటులో భాగస్వామ్యం కావాలని కోరారు. తొమ్మిదవ స్పోర్ట్స్, గేమ్స్‌లో ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని డాక్టర్ ముజీబ్ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ గూటికి తుర్కయంజాల్ 11వ వార్డు కౌన్సిలర్



నవతెలంగాణ - తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ గుండా భాగ్యమ్మ ధనరాజ్ మంగళవారం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, స్థానిక కౌన్సిలర్స్ కుంట ఉదయశ్రీ, మేతరి అనురాధ, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఎల్బీనగర్ - మహేశ్వరం - చార్మినార్

బుధవారం | నవంబర్ 08, 2023 | www.navatelangana.com

'కేసీఆర్ పాలనలో
వైశ్యులకు అన్ని రంగాల్లో గుర్తింపు'

నవతెలంగాణ - నాగోల్

సీఎం కేసీఆర్ పాలనలో వైశ్యులకు అన్ని రంగాల్లో తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభించిందని ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ శాఖ అధ్యక్షుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఐవీఎఫ్ నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక డైన్ ఇన్ హెూటల్ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో వైశ్యులను గుర్తించి ఒక ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీ పదవులు ఇవ్వడమే కాకుండా ఆరుగురు వైశ్యులకు కార్పొరేషన్ చైర్మన్ లుగా, రాష్ట్ర వ్యాప్తంగా 11మందికి మున్సిపల్ చైర్మన్ లుగా ఇంకా అనేక మందికి సర్పంచులుగా, ఆలయ కమిటీ చైర్మన్ లుగా అవకాశం కల్పించి..రాజకీయంగా ప్రోత్సహించారని తెలిపారు. ఉప్పల్ భగాయత్‌లో అత్యంత విలువైన 5 ఏకరాల భూమిని కూడా కేటాయించారని చెప్పారు. కానీ కాంగ్రెస్, బీజేపీలు వైశ్యులను ఓటు బ్యాంక్‌గా వాడుకుంటున్నారని, ఎప్పుడు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. వైశ్యులకు అండగా నిలబడ్డ బీఆర్ఎస్ కు మద్దతు ఇచ్చి కేసీఆర్ ను మూడో సారి సీఎంగా, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల కృష్ణారెడ్డి పాటి నర్సిరెడ్డి, ఐవీఎఫ్ రాష్ట్ర నాయకులు ఎల్వి కుమార్, కటకం శ్రీనివాస్, నరేష్, జిల్లా అధ్యక్షుడు రేపాల భద్రాద్రి రాములు, ప్రధాన కార్యదర్శి నూనె కిషోర్ కుమార్, కోశాధికారి గోవిందు బాలరాజు, నాయకులు కోటగిరి దైవాధీనం, తాళ్లపల్లి రాము, ఓరుగంటి పరమేష్, పారేపల్లి శ్రీనివాస్, కర్నాటి నగేష్, నాళ్ళ వెంకన్న, బండారు వెంకన్న, కోటగిరి రామకృష్ణ, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులు తెలుకుంట్ల శ్రీకాంత్, మిర్యాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్ కుమార్ గౌడ్



నవతెలంగాణ - ధూల్ పేట్

నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా సీహెచ్. ఆనంద్ కుమార్ గౌడ్ ను అధిష్టానం ప్రకటిం చింది. ఈ మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయనకు బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నాంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

'వడ్డెర వృత్తిదారులకు
క్వారీలపై హక్కులు కల్పించాలి'



నవతెలంగాణ - తుర్కయంజాల్

వడ్డెర వృత్తిదారులకు గుట్టలు, క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ లు కోరారు. మంగళవారం తుర్కయంజాల్ ప్రజా సంఘాల కార్యాలయంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఇడ్డగొట్టి సాయిలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ, విఘ్నేశ్‌లు మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారులకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ రాష్ట్రంలో సుమారుగా 4000 సొసైటీలు ఉన్న ఇప్పటికి కూడా ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు చేయడం లేదన్నారు. అంతే కాకుండా వడ్డెర వృత్తిదారులు చనిపోతే కనీసం ఎక్స్ గ్రేషియా కూడా చెల్లించడం లేదని, వెనుకబడిన వడ్డెర కుటుంబాలకు వడ్డెర బంధును ప్రకటించి ..వెనుకబడిన ప్రతి కుటుంబానికి రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ముఖ్యసలహాదారులు రూపని లోకనాథం మాట్లాడుతూ ఇండ్లు లేని వారికి డబల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా రేషన్ కార్డులు, పించన్లు ప్రతి నియోజకవర్గంలో ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోగుల రాజు, కుంచం శంకర్, గుంజె బాలరాజు, ఇడ్డగొట్టి ఓడ్డన్న, పసుపుల శ్రీను, దండుగుల బాలయ్య, నర్ర పాండు, గండికోట సత్యం తదితరులు పాల్గొన్నారు.



'సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి'

నవతెలంగాణ- బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అందించే సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 14వ డివిజన్ మల్లాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి, నాయకులు జేనిగ శ్రీనివాస్ రెడ్డిలు కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని మల్లాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా 19వ డివిజన్ పరిధిలో వివిధ కాలనీల్లో మాజీ సర్పంచ్, కౌన్సిలర్ ఎల్చల సుదర్శన్ రెడ్డి, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ చిగిరింత నర్సింహా రెడ్డిలు మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పి.వెంకట్ రెడ్డి, సుధాకర్, వివిధ కాలనీ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అందెలకు కుల సంఘాల ప్రతినిధుల మద్దతు



నవతెలంగాణ - మీర్ పేట్

స్వచ్ఛందంగా కుల సంఘాల ప్రతినిధులు తనకు మద్దతు ప్రకటిస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరామ్ యాదవ్ తెలిపారు. మీర్ పేట్ కార్పొరేషన్ లోని బీజేపీ క్వార్టర్స్ నుంచి వెంకటేశ్వర కాలనీలో మంగళవారం అందెల శ్రీరాములు యాదవ్ ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్వప్రయోజనాల కోసం పార్టీ మారి.. ప్రజల ప్రయోజనాలను తాకట్టుపెట్టారని విమర్శించారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. ఈ ప్రచారంలో జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, పెండ్యాల నర్సింహ, రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు దశరథ్, ప్రభాకర్, గాజుల మధు, సోమేశ్వర్, మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

'గోషామహల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం'



నవతెలంగాణ - ధూల్ పేట్

గోషామహల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రచార మీడియా ఇం చార్జి గోకరణ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. గాంధీ భవన్లో మంగళ వారం నిర్వహించిన కార్యక్రమం లో ఏఐసీసీ ఇంచార్జి విష్ణునాదన్, గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సునీతరావు సమక్షంలో ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో అప్పగించిన ప్రచార కార్యక్రమాల భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. నియోజక వర్గంలో ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తూ, ప్రజలను మమేకం చేస్తామన్నారు. అనంతరం తనకు పదవీ భాధ్యతలు అప్పగించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రోహిన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.





బిజినెస్

ఐఆర్‌సిటిసి లాభాల్లో 30 శాతం వృద్ధి

- మధ్యంతర డివిడెండ్ 125 శాతం



న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో ఇండియన్ రైల్వే కాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సిటిసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించింది. గడిచిన క్యూ2లో 30.36 శాతం వృద్ధితో రూ.294.67 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.226 కోట్ల లాభాలు నమోదు చేసింది. అధిక కాటరింగ్ అమ్మకాలు, టికెట్ల విక్రయాలు సంస్థ రెవెన్యూ, లాభాలను పెంచాయి. గడిచిన క్యూ2లో ఐఆర్‌సిటిసి రెవెన్యూ 23.91 శాతం వృద్ధితో 995.31 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.805.80 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. 2023-24కు గాను ప్రతీ రూ.2 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై మధ్యంతర డివిడెండ్ కింద రూ.2.50 శాతం లేదా 125 శాతం చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.160 కోట్లు వ్యయం కానుంది. ఈ మొత్తాన్ని నవంబర్ 17న వాటాదారులకు పంపించనుంది. మంగళవారం ఎన్‌ఎస్‌ఇలో ఐఆర్‌సిటిసి షేర్లు 1.68 శాతం పెరిగి రూ.682.75 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 6.29 శాతం లాభపడింది.

చైనా జిడిపి అంచనాలు పెంపు

- 5 శాతం నుంచి 5.4 శాతానికి చేరొచ్చు: ఐఎంఎఫ్



జెనివా : చైనా ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగు పడొచ్చని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనా వేసింది. ప్రస్తుత ఏడాదిలో ఆ దేశ వృద్ధి రేటు 5.4 శాతంగా, 2024లో 4.6 శాతంగా ఉండొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం ఈ అంచనాలు వరుసగా 5 శాతం, 4.2 శాతంగా ఉన్నాయి. కాగా వచ్చే ఏడాది జిడిపిలో తగ్గుదల చోటు చేసుకోవచ్చని పేర్కొంది. ఇందుకు అక్కడి రియల్ ఎస్టేట్ రంగం స్తబ్దతలో ఉండటమే కారణమని పేర్కొంది. ఇంతక్రితం అంచనాలతో పోల్చితే చైనా ఆర్థిక వ్యవస్థ 0.4 శాతం పాయింట్లు మెరుగుపడొచ్చని ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపినాథ్ పేర్కొన్నారు. ప్రాపర్టీ మార్కెట్‌కు మద్దతును ఇవ్వడానికి చైనా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.

ఈ సమగ్ర పాలసీ ప్యాకేజీలో ఆచరణ సాధ్యం కాని ప్రాపర్టీ డెవలపర్‌ల నిష్క్రమణను వేగవంతం చేయడం, నివాసాల ధరల స్థిరీకరణకు అడ్డంకులను తొలగించడం, గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనపు కేంద్ర ప్రభుత్వ నిధులను కేటాయించడం, బ్యాలెన్స్ షీట్‌లను సరిచేయడం తదితర చర్యలు చేపడుతుందని గీతా పేర్కొన్నారు. 2023లో ప్రపంచ వృద్ధి 3 శాతంగా, 2024లో 2.9 శాతంగా ఉండొచ్చని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఇది దశాబ్దాల్లోనే అత్యల్ప వృద్ధి రేటుగా నమోదు కానుందని పేర్కొంది. ప్రపంచ స్థాయిలో వ్యవస్థలు ఆర్థిక పునరుద్ధరణకు తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటున్నాయని పేర్కొంది. 2000 నుంచి 2019 మధ్య ప్రపంచ సగటు వృద్ధి రేటు 3.8 శాతంగా ఉంది. దీంతో పోల్చితే ఆర్థిక వ్యవస్థలు ఒత్తిడిలోకి జారుతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బాదంపప్పులతో మధుమేహం నివారణ

నవతెలంగాణ - హైదరాబాద్

నవంబర్ 14, 2023న ప్రపంచ మధుమేహ దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో బాదంపప్పులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ప్రీడయాబెటిస్‌ను నివారించడం సాధ్యమవుతుందని నిపుణులు చెపుతున్నారు. ఇటీవలి అధ్యయనాలు భోజనానికి 30 నిమిషాల ముందు 20 గ్రాముల బాదంపప్పును తీసుకోవడం వల్ల వ్యక్తులలో బ్లడ్ షుగర్ స్థాయిలు మెరుగుపడతాయని వెల్లడిరచింది. 23.3% (30లో ఏడుగురు) ప్రీడయాబెటిస్ రోగులు భోజనానికి ముందు బాదం (20గ్రా) తీసుకున్న తర్వాత రక్తంలో చక్కెర సాధారణ స్థాయికి తిరిగి వచ్చినట్లు కూడా కనుగొనబడిరది. 12 వారాలపాటు ప్రతిరోజూ బాదంపప్పు తీసుకోవడం వల్ల ఇన్సులిన్ రెసిస్టెన్స్ తగ్గటంతో పాటుగా , ఫాస్టింగ్ గ్లూకోజ్, ప్యాంక్రియాటిక్ పనితీరు మెరుగుపడుతుందని పేర్కొంది. ప్రతి రోజూ బాదం తీసుకోవడం వల్ల బరువు తగ్గడం, బీఎంఐ(బాడీ మాస్ ఇండెక్స్), నడుము చుట్టుకొలత తగ్గడం, మొత్తం కొలెస్ట్రాల్ తగ్గుదల ఏర్పడిరది. బాదములు తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. ప్రోటీన్, డైటరీ ఫైబర్, మంచి కొవ్వులు, విటమిన్ ఈ, మెగ్నీషియం మరియు పొటాషియం వంటి పోషకాలను ఉంటాయి.

అమెజాన్ 'ఫైనల్ డేస్' ఆఫర్లు

నవతెలంగాణ - హైదరాబాద్

దేశంలోని రెండు ముఖ్యమైన పండుగలు ధనత్రయోదశి, దీపావళి పురస్కరించుకొని అమెజాన్ గ్రేట్ ఇండియా ఫెస్టివల్ ఫైనల్ డేస్ పేరుతో అమెజాన్.ఇన్ ఆఫర్లు ప్రకటించింది. ఈ రెండు పండుగల సందర్భంగా ప్రతి ఒక్క వినియోగదారుడు ఫ్యాషన్‌గా వుండటానికి, బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులను మంచి ఆఫర్లపై కొనుక్కోవడానికి అవకాశం వుంటుందని ఆ సంస్థ ప్రకటించింది. అంతేగాకుండా, ఫ్యాషన్, బ్యూటీ బ్రాండ్లపై 80% వరకు ఆఫర్లను ఇస్తున్నట్లు తెలిపింది. ఎథ్నిక్, వెస్టర్న్ దుస్తులపై ఒక లక్షకుపైగా స్టయిల్స్‌ను ఎంపిక చేసుకోవచ్చు. 1500కిపైగా బ్రాండ్లపై బుక్ చేసుకున్న తేదీనాడే డెలివరీ సౌకర్యాన్ని పొందవచ్చు. జనస్య, టీబా, మేబెల్లైన్, మేఖేల్‌కోర్స్, కోసర్‌ఎక్స్, కాడల్కె, లినో పెరోస్, సుగర్ కాస్మొటిక్స్, బాటా వంటి అనేక బ్రాండ్లు ఈ ఆఫర్లపై వున్నాయి.

సింపుల్ స్కిన్ కేర్ స్కిన్ రేంజ్ ఉత్పత్తులకు ఆదరణ

నవతెలంగాణ - హైదరాబాద్

సింపుల్ స్కిన్‌కేర్ ఆరోగ్యవంతమైన, ప్రకాశవంతమైన చర్మం కోసం స్కిన్ రేంజ్ ఉత్పత్తులను అందిస్తోంది. రోజువారీ చర్మ సంరక్షణను మరింత విప్లవాత్మకంగా మారుస్తుంది సింపుల్ స్కిన్‌కేర్. ముఖ్యంగా సింపుల్ రిఫ్రెషింగ్ ఫేషియల్ వాష్ 100% సోప్-ఫ్రీ జెల్.. ప్రో-విటమిన్ బి, ఈతో సమృద్ధిగా ఉంటుంది. ఇది లోతైన, సున్నితమైన శుభ్రతను అందిస్తుంది. అలాగే, సింపుల్ సూతింగ్ ఫేషియల్ టోనర్ చర్మాన్ని శుభ్రపరిచిన తర్వాత, మాయిశ్చరైజింగ్‌కు ముందు ఉపయోగించడానికి ఇది ఎంతో అనువైనది. సింపుల్ హైడ్రేటింగ్ లైట్ మాయిశ్చరైజర్ చర్మం మృదువుగా, సంపూర్ణంగా హైడ్రేట్ అయ్యేలా చేస్తుంది.

'న్యూస్‌క్లిక్' కేసులో

ఢిల్లీ పోలీసులకు 'సుప్రీం' నోటీసులు



న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ కేసులో ఢిల్లీ పోలీసులకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపక చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్త, హెచ్‌ఆర్ విభాగం చీఫ్ అమిత్ చక్రవర్తి ఇటీవల తమ అరెస్టును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నివారణ) కింద ఢిల్లీ పోలీసులు తమను అరెస్టు చేయడాన్ని సమర్థిస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని కొట్టివేయాలని కోరుతూ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్లను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవార్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసును అత్యవసర విచారణ కోసం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ముందు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ప్రస్తావించారు. ఈ కేసు సోమవారం విచారణకు వచ్చినప్పుడు, ధర్మాసనం ఢిల్లీ పోలీసుల ప్రతిస్పందనను కోరుతూ రెండు పిటిషన్లకు సంబంధించి నోటీసు జారీ చేసింది. పిటిషనర్ల తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. 'అరెస్టుకు సంబంధించిన ఆధారాలను రాతపూర్వకంగా అందించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన పంకజ్ బన్సల్ తీర్పును విస్మరించారు. అరెస్టు మెమో చూడండి. ఏమీ అందించబడలేదు' అని పేర్కొన్నారు. జస్టిస్ గవార్ జోక్యం చేసుకుని 'సెలవు ముగిసిన వెంటనే మేము ఈ పిటిషన్‌ను తీసుకుంటాం' అని చెప్పారు. 'వైద్య కారణాలపై మధ్యంతర ఉత్తర్వుల కోసం ఒక దరఖాస్తు కూడా ఉంది. పిటిషనర్ పుర్కాయస్థ వయసు 71 ఏండ్లు' అని కపిల్ సిబల్ తెలిపారు. ప్రధాన పిటిషన్లతో పాటు మధ్యంతర ఉపశమనం కోసం దాఖలు చేసిన దరఖాస్తును కూడా అదేరోజు విచారిస్తామని జస్టిస్ గవార్ తెలిపారు.

నిరసనల విజయవంతంపై ఏఐకేఎస్ అభినందన

సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపు మేరకు న్యూస్‌క్లిక్ మీడియా సంస్థపై జరిగిన అన్యాయమైన దాడులకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా నిరసనలను విజయవంతం చేసి నందుకు రైతులను అఖిలభారత కిసాన్ సభ (ఎఐకెఎస్) అభినందించింది. 'న్యూస్‌క్లిక్‌పై ఎఫ్‌ఐఆర్‌లో రైతుల ఉద్యమం దేశ వ్యతిరేకమని, విదేశీ, తీవ్రవాద శక్తులు నిధులు సమకూరు స్తున్నాయని నిరాధారంగా ఆరోపించింది. నిబద్ధత, దేశభక్తి కలిగిన రైతుల పోరాటాన్ని అప్రతిష్టపాలు చేసే ప్రయత్నం ఇది. వ్యవసాయం, మండీలు, ఆహార పంపిణీపై నియంత్రణను కార్పొరేట్ దిగ్గజాలకు అప్పగించడానికి రూపొందించిన మూడు వ్యవసాయ చట్టాల వెనుక మోసపూరిత అజెండాను రైతులు చారిత్రాత్మక ఉద్యమం ద్వారా తిప్పికొట్టారు. ఆ ఉద్యమంపై కేంద్రం చేస్తున్న తప్పుడు ఆరోపణలను తిప్పికొడుతూ రైతులు మరోసారి ఐక్యంగా ఉద్యమించారు' అని ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యూస్‌క్లిక్‌పై నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ కాపీలను దగ్ధం చేశారు. హర్యానా, పంజాబ్, జమ్మూ కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్, ఇతర రాష్ట్రాలతో సహా అనేక రాష్ట్రాల్లో ఆందోళనలు జరిగాయి.

ఉదాసీనత వద్దు

- ఎన్నికలయ్యేదాకా నిరంతర శిక్షణ ఇవ్వాల్సిందే

పోలీసులు, ఎన్నికల సిబ్బందికి కేంద్ర బృందం దిశానిర్దేశం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



ఎన్నికల నిర్వహణ విధుల్లో క్షేత్రస్థాయి సిబ్బంది, ఉద్యోగులు ఎవరూ ఉదాసీనంగా వ్యవహరించొద్దని కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక పరిశీలకులు అజయ్ వి నాయక్ మంగళవారం ఢిల్లీ నుంచి జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీసులు, సిబ్బంది, అధికారులకు నిరంతర శిక్షణ ఇస్తూనే ఉండాలనీ, దీనివల్ల అప్రమత్తత పెరుగుతుందని సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల వివరాలున్న ఈవీఎమ్‌లను భద్రపరిచే స్ట్రాంగ్ రూముల్లో, మరే ఇతర ఈవీఎమ్‌లు భద్రపరచకూడదని హెచ్చరించారు. ఓటరు కార్డుల ముద్రణను ఈనెల 20వ తేదీకల్లా పూర్తిచేయాలని ఆదేశించారు. మరో కేంద్ర ప్రత్యేక పరిశీలకులు (పోలీస్) దీపక్ మిశ్రా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల విధులతో సంబంధంలేని వ్యక్తులు వృథా కాలక్షేపం చేస్తూ తచ్చాడటాన్ని అనుమతించకూడదని చెప్పారు. నోటిఫై చేసిన పోస్టల్ ఓటర్ల తుదిజాబితా ముద్రిత ప్రతిని తప్పనిసరిగా అభ్యర్థులకు, రాజకీయపార్టీలకు ఇచ్చి, వారి నుండి పొందిన రశీదును భద్రపరచుకోవాలనీ, దీనివల్ల కొన్ని వివాదాలను, దురభిప్రాయాలను దూరం చేయవచ్చని సూచించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు తేలికగా స్పందించడం లేదా అతిగా స్పందించడం క్షంతవ్యంకాదన్నారు. మరో కేంద్ర ప్రత్యేక పరిశీలకులు (వ్యయం) ఆర్. బాలకృష్ణన్ మాట్లాడుతూ అభ్యర్థుల ఖర్చులపై తప్పనిసరిగా షాడో రిజిస్టర్లను నిర్వహించాలని ఆదేశించారు. పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు కేవలం సాంకేతిక కారణాలతో అనుమతులను తిరస్కరించవద్దని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ అన్నారు. ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి అభ్యర్థులు ప్రజాభిప్రాయం కోరేందుకు అవసరమైన ప్రచారం చేసుకొనేందుకు అవకాశాలు కల్పించాలని చెప్పారు.

నామినేషన్ల సందర్భంగా దాఖలైన అఫిడవిట్లను పరిశీలించి వెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు సీఈఓ లోకేష్ కుమార్, జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ సీఇఓ సత్యవాణి, డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర నోడల్ అధికారి(వ్యయం) మహేష్ భగవత్, రాష్ట్ర పోలీసు నోడల్ అధికారి సంజయ్ కుమార్ జైన్ తదితరులతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు, డీఈఓలు, ఎస్పీలు, కమిషనర్లు పాల్గొన్నారు.

పట్టుబడిన సొత్తు రూ.518 కోట్లు

ఎన్నికల తనిఖీల సందర్భంగా స్వాధీనం చేసుకున్న సొత్తు రూ.518.90 కోట్లకు చేరింది. ఈ మొత్తం షెడ్యూల్ అమల్లోకి వచ్చిన అక్టోబర్ 9 నుంచి నవంబర్ 7వతేదీ ఉదయం 9 గంటల వరకు జరిగిన తనిఖీల సందర్భంగా స్వాధీనం చేసుకున్నదని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. గడచిన 24 గంటల్లో రూ. 3.21 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నామనీ, దీనితో మొత్తం నగదు విలువ రూ.177.32 కోట్లకు చేరిందని వివరించారు. బంగారం, వెండి, వజ్రాలు, ప్లాటినంతో పాటు ఇతర ఆభరణాలు, అక్రమ మద్యం, ఉచిత పంపిణీ కోసం తరలిస్తున్న బియ్యం, చీరలు, కుక్కర్లు, క్రీడాసామాగ్రి వంటి వాటిని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ మొత్తం విలువ రూ. 518 కోట్ల 90 లక్షల 13 వేల 033 ఉంటుందని అంచనా వేశామన్నారు.

ఏదో ఒకరోజు నేను సీఎం అవుతా..!

నల్లగొండ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్

ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి ముఖ్యమంత్రి అయ్యే రోజు వస్తుందని, ఏదో ఒకరోజు తాను సీఎంను అవుతానని భువనగిరి ఎంపీ, నల్లగొండ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రోడ్డు షోలో మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ పార్టీ మాయమాటలు చెప్పి గత ఎన్నికల్లో విజయం సాధించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తమకు నష్టం జరుగు తుందని తెలిసినా సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చా రన్నారు. కానీ తెలంగాణ ఇచ్చిన లక్ష్యం నెరవేరలేదన్నారు. రైతులు, చేనేత కార్మికులు, విద్యార్థుల ఆత్మహత్యల కోసం తెలంగాణను తెచ్చుకోలేదన్నారు. ఉద్యోగాల భర్తీలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పోలింగ్ చివరి రోజున రైతుబంధు డబ్బులు వేస్తారని, ఎవరూ మోసపోవద్దని హితవు పలికారు. నల్లగొండలో ప్రస్తు తం కనిపిస్తోన్న అభివద్ధి తాను చేసిందే అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తాము ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ కట్టిన నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు డెబ్బై ఏళ్లయినా చెక్కు చెదరలేదని, కానీ కేసీఆర్ కట్టిన కాళేశ్వరం బ్యారేజీ అప్పుడే బీటలు వారిందన్నారు. డిసెంబర్ 9 మన లక్కీ నెంబర్ అని, ఆ రోజు సోనియా పుట్టిన రోజు అని, ఆ రోజే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు.

మూతపడుతున్న ఆస్పత్రులు, సేవల కేంద్రాలు



గాజా, జెరూసలేం : ఎంతగానో అవసరమైన ఇంధన నిల్వలు తరిగిపోతుండడంతో యుద్ధంతో అతలాకుతలమవుతున్న గాజాలోని ఆరోగ్యం, పారిశుధ్యం, నీరు, ఆహార సర్వీసులు దాదాపు 'బ్రేకింగ్ పాయింట్' కు చేరుకుంటున్నాయని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. ఇప్పటివరకు గాజా స్ట్రిప్‌కు 569 ట్రక్కుల సాయం వచ్చింది కానీ వాటిల్లో ఏ ఒక్క దాంట్లోనూ ఇంధనం లేదని ఐక్యరాజ్య సమితి మానవతా వ్యవహారాల సమన్వయ కార్యాలయ ప్రతినిధి (ఒసిహెచ్‌ఎ) జేన్స్ లారెకె వ్యాఖ్యానించారు. "మరిన్ని కార్యాలయాలు, సేవల కేంద్రాలు మూతపడుతున్నాయి. ప్రాణాలను కాపాడే మార్గాలు కూడా మూసుకుపోతున్నాయి." అని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి క్రిస్టినా లిండ్‌మేరర్ వ్యాఖ్యానించారు.

గాజాలోకి ఇంధనాన్ని అనుమతించే విషయమై జరుగుతున్న చర్చల్లో కొంత పురోగతి వుందంటూ గత వారం ఐక్యరాజ్య సమితి ఎయిడ్ చీఫ్ మార్టిన్ గ్రిఫిత్స్ పేర్కొన్నారు. కానీ ఆ చర్చలు విఫలమైనట్లు కనిపిస్తోంది. గాజాను పూర్తిగా దిగ్బంధించాలన్న వ్యూహంలో భాగంగా ఇజ్రాయిల్ ఆ ప్రాంతంలోకి విద్యుత్ సరఫరాను నిలిపివేసి, ఇంధనాన్ని ప్రవేశించకుండా దిగ్బంధించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా గాజాపై ఇజ్రాయిల్ భూ, వైమానిక, సముద్ర ఆంక్షలను అమలు చేస్తోంది.

బలయ్యేది పిల్లలే !

ప్రతి రోజూ గాజాలో సగటున 134మంది పిల్లలు యుద్ధానికి బలవుతున్నారు. ఇప్పటివరకు నెల రోజుల్లో 4,237 మంది చిన్నారులు మృతి చెందారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నెల రోజుల్లో గాజాలో 10,328మంది పాలస్తీనియన్లు మరణించగా, ఇజ్రాయిల్‌లో 1400 మందికిపైగా చనిపోయారు.

దాడులతో బందీలను విడుదల చేయలేకపోతున్నాం

గాజాలో బందీలుగా వున్న 12మందిని విడుదల చేయడానికి తాము సిద్ధంగా వున్నప్పటికీ ఇజ్రాయిల్ వైమానిక, పదాతి దాడుల కారణంగా విడుదల చేయలేకపోతున్నామంటూ హమస్ సాయుధ విభాగం ఖ్వాసమ్ బ్రిగేడ్స్ తెలిపింది. ఈ మేరకు టెలిగ్రామ్ చానెల్‌లో పోస్టు పెట్టింది. 241మందిని బందీలుగా చేపట్టారని ఇజ్రాయిల్ పేర్కొం టోంది. వారిలో ఇప్పటివరకు నలుగురిని విడుదల చేవారు. వారిలో ఇద్దరు ఇజ్రాయిలీలు కాగా మరో ఇద్దరు అమెరికన్లు.

ఇజ్రాయిల్‌కు ఆయుధాలు తెస్తున్న నౌక దిగ్బంధం

ఆయుధాలు, ఇతర మిలటరీ పరికరాలను తీసుకుని ఇజ్రాయిల్‌కు వెళ్ళడానికి వాషింగ్టన్ లోని ఒక ఓడరేవులో సిద్ధంగా వున్న నౌకను వందలా దిమంది అమెరికన్ ఆందోళన కారులు అడ్డగించారు. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని వారు డిమాండ్ చేశారు.

వినోదాల ఫేసెస్ ఆఫ్ అమెజాన్.. ఆయేషా హుదా

నవతెలంగాణ - హైదరాబాద్



పండుగలు ఆనందాన్ని, ఆనందాన్ని అందిస్తాయి. పండుగ సీజన్ ప్రారంభమైనందున అమెజాను దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, సహచరులు, భాగస్వాములందరిలో ఉత్సాహభరితమైన మార్పు వస్తుంది. పండుగ సీజన్ అయినా లేదా అంతకు మించి అయినా, అమెజోనియన్ల పని, ఆనందాన్ని సజావుగా మిళితం చేస్తారు, అందరూ ఒకే లక్ష్యాన్ని సాధించడం కోసం: కస్టమర్ల కోసం ప్రత్యేకంగా మ్యాజిక్ ను జోడించడం. ప్రైమ్ వీడియో కోసం కంటెంట్ మార్కెటింగ్కు నాయకత్వం వహించే అయేషా హుడా ఈ ఉత్సాహానికి కేంద్రంగా ఉన్న అలాంటి అమెజోనియన్. పండుగల సీజన్లో కుటుంబాలు కలిసి ఆనందించగలిగే బహుళ భాషలు, శైలులలో విస్తృతమైన షోలు, సిరీస్లను వీక్షకులు యాక్సెస్ చేయగలరని నిర్ధారించు కోవడానికి ఆమె అవిశ్రాంతంగా కృషి చేస్తుంది. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ గురించి, అయేషా మాట్లాడుతూ పండుగ సీజన్ అనేది ఇంట్లో, పనిలో ఒక ఉత్తేజకరమైన సమయం. ఈ సీజన్ అంతా ఆనందాన్ని అందించడమే. పండుగ సీజన ప్రతి ఒక్కరూ ఆనందించగలరని నిర్ధారిస్తూ, కళా ప్రక్రియలు, భాషల్లో విస్తరించి ఉన్న వినోద శ్రేణితో కస్టమర్లను ఆనందపరిచేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ది ఆస్పిరెంట్స్', 'అఫ్లోడ్ సీజన్ 3' వంటి సిరీస్ నుండి, 'మస్త్ మే రెహ్నే కా', 'ది అదర్ జోయ్' వంటి అమెజాన్ ఒరిజినల్ సినిమాలు, పిఐ మీనా' వంటి మనోహరమైన సిరీస్లు 'టకేషి'ల భారతీయ రీబూట్ 'ది బరియల్' 'ట్రాన్స్ఫార్మర్స్ - రైజ్ ఆఫ్ ది బీస్ట్స్' వంటి హాలీవుడ్ బ్లాక్బస్టర్లకు క్యాబిల్, అమెజాన్ విభిన్న వినోదాలతో వేడుకలను లైట్ చేయడానికి సిద్ధంగా ఉంది.

లోకి సీజన్ 2పై ప్రధాన రచయిత ఎరిక్ మార్టిన్ ఏమన్నారంటే?

నవతెలంగాణ - హైదరాబాద్

అందరూ అత్యంత ఆసక్తిగా వేచి చూస్తున్న 'లోకి' రెండవ సీజన్ డిస్నీ+ హాట్ స్టార్లో ప్రత్యేకంగా ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగులో ప్రతివారం ఎపిసోడ్లతో అందుబాటులో ఉంది. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కెవిన్ ఆర్. రైట్ మరోసారి అభిమానుల-ఇష్ట పాత్ర లోకిని మళ్లీ తెర పైకి తీసుకురాగా, ఈ పాత్రను స్టార్ టామ్ హిడిల్స్టన్ పోషించారు. జస్టిన్ బెన్సన్, ఆరోన్ మూర్హెడ్, డాన్ డెలీవ్ కస్రా ఫరాహనీ దర్శకత్వం వహించారు. లోకి సీజన్ 2లో గాడ్ ఆఫ్ మిస్చీఫ్ ప్రయాణం గురించి ప్రధాన రచయిత ఎరిక్ మార్టిన్ మాట్లాడుతూ, టీవీఏని రక్షించేందుకులోకి తీవ్రంగా ప్రేరేపించబడతాడని తెలిపారు. అతను మిగిలివారు తనకు చెప్పినవన్నీ విశ్వసిస్తాడని, అది నిజమైతే అప్పుడు పలు రకాలుగా స్పందిస్తాడని వివరించారు. టీవీఏలో లోకి ఒక ఇంటిని కనుగొనడంతో ఆసక్తి పెరుగుతుందని చెప్పారు. ఏదేమైనప్పటికీ, ఈ సీజన్ను డిస్నీ+ హాటర్లో చూడాల్సిందేనని చెప్పారు.

సీపీవీసీ రెసిన్ ప్లాంట్ కోసం భూమి పూజ చేసిన లుబ్రిజోల్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

నవతెలంగాణ - హైదరాబాద్

స్పెషాలిటీ కెమికల్స్‌లో అంతర్జాతీయంగా అగ్ర గామి అయిన లుబ్రిజోల్ మరియు ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన ప్రతిష్టాత్మక కంపెనీ గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఈరోజు 100,000 మెట్రిక్-టన్నుల సీపీవీసీ రెసిన్ ప్లాంట్‌ను భారతదేశం లోని గుజరాత్ రాష్ట్రం విలాయత్ లో మొదటి దశను ప్రారంభించేందుకు భూమి పూజ చేశాయి. గ్రాసిమ్ ఇండస్ట్రీస్ సైట్ లో ఉన్న సదుపాయం ప్రపంచవ్యాప్తంగా సీపీవీసీ రెసిన్ ఉత్పత్తికి అతిపెద్ద సింగిల్- సైట్ సామర్థ్యంగా ఉంటుంది, ఇది భారతదేశంలో అలాగే నేపాల్, బంగ్లాదేశ్, ఇండోనేషియా వంటి పొరుగు దేశాలలో పైపింగ్ అప్లికేషన్‌ల కోసం పెరుగుతున్న సీపీవీసీ డిమాండ్‌ను తీర్చడానికి రూపొందించబడింది. ఈ రెసిన్ ప్లాంట్ లుబ్రిజోల్ యొక్క అత్యంత అధునాతన సీపీవీసీ రెసిన్ తయారీ సాంకేతికతను ఉపయోగించుకుంటుంది.

ఫోన్‌పేలో డిజిటల్ గోల్డ్‌పై క్యాష్‌బ్యాక్ ఆఫర్లు

నవతెలంగాణ - హైదరాబాద్

దంతేరస్ (ధన త్రయోదశి), దీపావళి 2023 పండుగ సీజను పురస్కరించుకుని, 24కే బంగారంపై ఉత్సాహపూరిత క్యాష్‌బ్యాక్ ఆఫర్లను అందించనున్నట్టు ఫోన్‌పే ప్రకటించింది. ఫోన్పే నుండి కనీసం రూ. 1000 విలువ కలిగిన డిజిటల్ బంగారం కొనుగోలు చేసే వినియోగదారులు, రూ.3000 వరకు గ్యారంటీ క్యాష్‌బ్యాక్ అందుకోవచ్చు. ఈ ఆఫర్ నవంబర్ 9-12, 2023 మధ్య జరిపే వన్-టైమ్ లావాదేవీలన్నిటికీ ఒక వినియోగదారుకు ఒకసారి) చెల్లుతుంది. భారతదేశంలోని 19,000పైగా పోస్టల్ కోడ్లలో నివసిస్తున్న 1 కోటికి పైగా కస్టమర్లు ఫోన్‌పే వేదికలో అత్యంత స్వచ్ఛమైన 24కే బంగారాన్ని పారదర్శకమైన ధరల్లో కొనుగోలు చేశారు.

దుబాయ్‌లో దీపావళి వైభవం

నవతెలంగాణ - హైదరాబాద్

దీపావళి సీజన్లో దుబాయ్ విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తోంది. అలాగే, నగరం అంతటా ఉన్న కొన్ని ఉత్తమ రెస్టారెంట్లలో మనసారా భోజనం, సాంప్రదాయ వంటకాలు, మనోహరమైన రుచికరమైన వంటకాలతో జిహ్వాభిరుచి తీర్చుకోవచ్చని దుబాయ్ పర్యాటక విభాగం చెపుతోంది. ముఖ్యంగా గ్లోబల్ విలేజ్లో దీపావళిని జరుపుకోవచ్చు. ఇక్కడ ఆకర్షణీయమైన బాలీవుడ్ ప్రదర్శనలను ఆస్వాదించవచ్చు, ఇండియన్ చాట్ బజార్లో సాంప్రదాయ భారతీయ వీధి ఆహారాన్ని కూడా రుచి చూడవచ్చు. లా పెర్లేలో విజువల్ కోలాహలం, అద్భుతమైన ప్రదర్శనలను చూడవచ్చు. రుచులు, రంగులు, సుగంధాల సింఫోనీలో మునిగిపోవాలనుకునే వారిని వార్క్ ఆహ్వానిస్తుంది. ఇక్కడ త్రీ-కోర్సు డైనింగ్ అనుభవం పొందవచ్చు. దీపావళి స్ఫూర్తితో, దుబాయ్ జ్యువెలరీ గ్రూప్ దుబాయ్ అంతటా రిటైల్ కార్యక్రమంను నిర్వహిస్తోంది. ప్రఖ్యాత జ్యువెలర్లు ప్రత్యేకమైన దీపావళి కలెక్షన్లను ప్రదర్శిస్తారు, ఆమరా రెస్టారెంట్లో క్యూరేటెడ్ మెను రుచులు ఆస్వాదించవచ్చు.

'ట్రైప్‌కాస్ట్'తో తెలుగులో గుర్తింపు : అదితి పోహంకర్

నవతెలంగాణ - హైదరాబాద్

'ఆమె', 'ఆశ్రమం' వంటి షోలతో పాటు మరాఠీ సూపర్‌హిట్ 'లాల్ భారీ' వంటి షోలతో ప్రసిద్ధి చెందిన ఓటీటీ స్టార్ అదితి పోహంకర్ ఇటీవల ట్రైప్‌కాస్ట్ అనే సౌత్ ఇండియన్ చిత్రాన్ని ముగించారు. ఇప్పుడు మణిరత్నం, వెట్రిమారన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ వంటి దిగ్గజాలతో పనిచేయాలనుకు ంటున్నారు. విజయ్ టెండూల్కర్ మరాఠీ నాటకం 'పహిజే జాతిచే' హిందీ అనుసరణ అయిన జీ థియేటర్ 'ట్రైప్‌కాస్ట్'లో ఆమె నటించింది. అది ఇప్పుడు కన్నడ, తెలుగులో కూడా ప్రసారం కాబోతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విజయ్ టెండూల్కర్ మనం దూరంగా చూసే వాస్తవాల గురించి నాటకాలు రాశాడు, కానీ అతను వాటిని అద్భుతమైన కళగా అందించాడని అన్నారు. అతనిలాగే, దక్షిణాదిలోని చాలా మంది కథకులు కూడా ప్రభావవంతమైన ఇతివృత్తాలు, శక్తివంతమైన కథలు, పదునైన పాత్రలపై దృష్టి పెడతారని అన్నారు.

శూన్యతో ఎంజి మోటార్ భాగస్వామ్యం

నవతెలంగాణ - హైదరాబాద్

100 ఏళ్ల చరిత్ర కలిగిన బ్రిటిష్ ఆటోమొబైల్ బ్రాండ్ ఎంజి (మోరిస్ గ్యారేజెస్), నీతి ఆయోగ్ నేతృత్వంలోని శూన్య- జీరో పొల్యూషన్ మొబిలిటీ ప్రచారంతో తన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. భారతదేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగం. ఈ భాగస్వామ్యం ఈవిల స్వీకరణను వేగవంతం చేయడం మరియు మరింత స్థిరమైన రేపటి కోసం దోహదపడే పెద్ద లక్ష్యాన్ని ప్రతిధ్వనిస్తుంది. ఈ టైఅప్లో భాగంగా ఎలక్ట్రిక్ వెహికల్ డొమైన్లో దాని కీలకమైన అభివృద్ధిని అందించడానికి, భాగస్వామ్యం చేయడానికి శూన్య ప్రచారంతో చురుకుగా పాల్గొంటుంది. ఈ భాగస్వామ్యం ఈవి రంగానికి ఎంజి నిబద్ధతను నొక్కి చెబుతుంది, వినూత్న పరిష్కారాలు మరియు పరిశ్రమ, ప్రభుత్వం రెండింటితో సినర్జిస్టిక్ సంబంధాల ద్వారా దాని వృద్ధిని సులభతరం చేయడానికి దాని దీర్ఘకాలిక దృష్టిని నొక్కి చెబుతుంది.

తస్వ ఆటమ్ వింటర్-23 కలెక్షన్ ప్రచారం ఆవిష్కరణ

నవతెలంగాణ - హైదరాబాద్

రణ్బీర్ కపూర్, అనన్య పాండే బ్రాండ్ అంబాసిడర్లుగా, తస్వ తమ ఆటమ్ వింటర్ 2023 కలెక్షన్ ప్రచార చిత్రం ఆవిష్కరించింది. ఆధునిక భారతీయ పురుషుడిని నిశితంగా పునర్నిర్వచించడంతో పాటుగా భారతీయ సంస్కృతి, సంప్రదాయంను ఈ కలెక్షన్ పునరావిష్కరిస్తుంది. దూరదృష్టి గల కోటూరియర్ తరుణ్ తహిలియానీ, వినియోగదారు పవర్ హౌస్ ఆదిత్య బిర్లా ఫ్యాషన్, రిటైల్ లిమిటెడ్ మధ్య అద్భుతమైన భాగస్వామ్యంతో, బ్రాండ్ వారసత్వం, సాంస్కృతిక సంపద, కళాత్మక నైపుణ్య సమ్మేళనంగా రూపుదిద్దుకుంది.